




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 44 వెల : 4 సోమవారం 27 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

హైదరాబాద్ : ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు నూతన సంక్షేమ కార్యక్రమాలను కొడంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్రానికి అంకితం చేశారు.నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకు



న్నామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని రీతిలో ఉద్యోగాలు ఇచ్చామని, అదే విధంగా కొత్త పథకాలు అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం మొదలెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. జనవరి 26 న బ్యాంకులకు సెలవు రోజు అయినందున అర్ధరాత్రి తర్వాత రైతు భరోసా కింద రైతు ఖాతాల్లో ప్రతి ఎకరాకు 6 వేల చొప్పున డబ్బు జమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రజా పాలన అంటే అధికార యంత్రాంగం ప్రజల దగ్గరకు వచ్చి ప్రజల చేత, ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చేత విజ్ఞప్తులు తీసుకొని పరిష్కరించాలి. అందుకే అధికారులను గ్రామాలకు పంపించాం

### రాష్ట్రాల హక్కులను హరిస్తే సహించబోం

## మోడీకి రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్ :యూజీసీ నిబంధనలు మార్పు చేయాలని చూడటం రాజ్యాంగంపై దాడి చేసినట్లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓపెన్ యూనివర్సిటీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత ఉందని ఆనాడు పీవీ నరసింహారావు ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు.సమాజంలో సమస్యలకు ఇక్కడి నుంచే పరిష్కారం ప్రారంభం కావాలన్నారు. విద్యా హక్కును దూరం చేసే హక్కు పాలకులకు ఎవరూ ఇవ్వలేదని, నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు వీసీలను నియమించామని రేవంత్ రెడ్డి అన్నారు.వందేళ్ల తరువాత ఉస్మానియా యూనివర్సిటీకి దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్తను వీసీగా నియమించామని చెప్పారు. యూనివర్సిటీల్లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని వీసీలను ఆదేశించినట్లు తెలిపారు. తెలంగాణ సమాజానికి చికిత్స అందించాల్సిన బాధ్యత యూనివర్సిటీ వీసీలపై ఉందని, పదేళ్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయమని చెప్పామని, అది అమలు చేసే బాధ్యత తాము తీసుకుంటామని చెప్పారు.యూనివర్సిటీల ప్రైవేటీకరణ సరికాదు యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన సరికాదని సీఎం అన్నారు.

### ప్రజాప్రభుత్వంలో తెలంగాణ

## సంస్కృతికి పెద్దపీట

### - గవర్నర్



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

### గవర్నర్ చేతుల మీదుగా 13 మంది అధికారులకు

## ప్రభుత్వ అవార్డుల ప్రధానం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన 13 మంది అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారాలను అందజేశారు. నేడు పరేడు గ్రౌండ్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకల లో ఈ అవార్డు లు ప్రధానం చేసారు.1. విక్రమ్ సింగ్- అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్2. ముషారఫ్ ఫరూఖీ-చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



,3. అనురాగ్ జయంతి-జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసీ4. ఎస్.ఎహరీశ్-స్పెషల్ కమిషనర్ అండ్ ఎక్స్ అఫిషి యో స్పెషల్ సెక్రెటరీ, జీఏ5. ఈవీ నరసింహారెడ్డి- కమిషనర్- పా ఠశాల విద్యా డైరెక్టర్6. అనుదీప్ దురిశెట్టి- హైదరాబాద్ కలెక్టర్7. కర్నా టి వరుణ్ రె డ్డి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్8. కె. విద్యా సాగ ర్ - ఓఎస్డీ చీఫ్ సెక్రటరీ9. జి. రాజేశ్వర్ రెడ్డి -ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్10. మా మిడి హరికృష్ణ- సంస్కృతి డైరెక్టర్11. నరసిం గరావు- ఆర్ అండ్ బీ సూపరింటెండెంట్ ఇంజినీర్12. కె.మనోహర్ బాబు- ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్13. వి.సర్వేశ్ కుమార్ - సీఎస్ ఆఫీస్ సీనియర్ కన్సల్టెంట్

### పద్మ అవార్డుల విషయంలో కేంద్రం వివక్ష

## సీఎం రేవంత్ అసంతృప్తి



హైదరాబాద్ : పద్మ అవార్డుల అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.. అవా ర్డుల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయా లని సీఎం యోచిస్తున్నారు.గద్దర్ (పద్మవి భూషణ్), చుక్కా రామయ్య (పద్మ భూషణ్), అందేశ్రీ (పద్మ భూషణ్), గోరేటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్ తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులకు పద్మ పురస్కారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు.

## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

### ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్..!



శ్రీహరికోట: ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది.

### రాష్ట్రాల హక్కులను హరించే

## అధికారం కేంద్రానికి లేదు

### : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమని అన్నారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించడమేనని ఎమ్మెల్సీ కవితఅన్నారు. ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె



పాల్గొని మాట్లాడారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉందన్నారు. కింది స్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు.
కానీ, బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి మీకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వము అని మాట్లాడుతున్నారు.రాజ్యాంగంలో ఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని స్పష్టం చేశారు.

### ఈ వేడుక మన రాజ్యాంగ

## విలువలను కాపాడుతుంది

### : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దేశ ప్రజలందరికీ ప్రధాని మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మనం మన అద్భుతమైన గణతంత్ర వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా మన అభివృద్ధి ప్రయాణం ప్రజాస్వామ్యం, గౌరవంతోపాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా మార్గాన్ని రూపొందించిన మహనీయులందరికీ నివాళులర్పిస్తున్నా. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదిగా పోస్ట్ చేశారు.76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాయకత్వంలో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే కార్యక్రమం ప్రారంభమైంది.

### కురుమూర్తి గుడిలో ప్రమాణం చేసేందుకు రెడీనా..

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడేవి అన్నీ అబద్ధాలే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మహబూబ్ నగర్ పెండింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. తడిబట్టలతో పాలమూరు కురుమూర్తి గుడికి పోదామని.. ఎవరు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేద్దామా అని సవాలు విసిరారు. కురుమూర్తి గుడికి వస్తావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది ఎవరని ప్రశ్నించారు. రెండు దశాబ్దాల పాటు నువ్వు ఉన్న తెలుగుదేశం పార్టీ, నువ్వు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీనే కదా పాలమూరు ప్రాజెక్టులను మోసం చేసిందని నిలదీశారు. పదేండ్లు తెలుగుదేశం పార్టీ, పదేండ్లు కాంగ్రెస్ పార్టీ మొత్తంగా 20 ఏండ్ల పాటు కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. ఆ 20 ఏండ్లలో 26 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. నీళ్ల మంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టుల దగ్గరే పడుకొని రాత్రింబవళ్లు కష్టపడి 6 లక్షలకు పైగా ఎకరాలకు నీళ్లిచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ఉండి అబద్దాలు చెప్తే నిజమవుతాయా అని మండిపడ్డారు.

### మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లడిగారా?

## భట్టి విక్రమార్కపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేషన్ కార్డు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను అమలు చేస్తామని భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా అని నిలదీశారు.మండలానికి ఒక గ్రామంలోనే మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా ? మండలానికి ఒక గ్రామంలోనే మీ ఎన్నికల ప్రచారం చేశారా ? మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా ? మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా అని భట్టి విక్రమార్కను కేటీఆర్ ప్రశ్నించారు. నాడు "అందరికీ అన్నీ.." అని.. నేడు "కొందరికే కొన్ని.." పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు.. రాష్ట్రంలోని ప్రతి మండలం.. ప్రతి గ్రామంలోని.. ప్రతి ఇంటా.. అబద్ధపు హామీలను ఊదరగొట్టి.. "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# మోడీ నాయకత్వంలో.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

**-కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి. రాయలు**



**తిరుపతి,జనవరి 26 (న్యూస్ 9 ప్రతినిధి)**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో ఇతర దేశాలతో పోటీపడి అభివృద్ధి బాటలో వెళ్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి. రాయలు అభిప్రాయపడ్డారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్,ప్రముఖ అడ్వకేట్ మరియు బిజెపి నాయకుడు అజయ్ కుమార్ అలాగే ఇతర బిజెపి నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పిసి. రాయలు మాట్లాడుతూ.. 2047 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగా నిలబెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ తరపున గత 20 ఏళ్లుగా ప్రజలకు అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్విరామంగా చేస్తూ ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అనేది భగవద్గీత తో సమానమని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పంచశీల సూత్రాలను దేశ ప్రధాని అమలు చేస్తుండడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, గాయత్రి సుబ్రమణ్యం రెడ్డి,రత్నశేఖర్,స్థానిక బిజెపి నాయకులు అలాగే కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**వరంగల్ :** వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై, మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం. భారీ ఐరన్ మెటీరియల్ లోడ్తో వెళ్తున్న లారీ తాడు తెగిపోవడంతో పక్కనే ఉన్నటువంటి ఆటోపై పడిపోవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి పైగా మృతిమృతుల సంఖ్య, వివరాలు తెలియాల్సి ఉంది.సంఘటన స్థలానికి చేరుకున్న మామునూరు పోలీసులు..

## ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్షతగ్రాత్రులను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పరామర్శించారు





**ఖమ్మం -** వరంగల్ మామునూరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్షతగ్రాత్రులను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పరామర్శించారు. ఎంజిఎంలోని వేర్వేరు వార్డుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చారు. వారు తిరిగి పూర్తిగా కోలుకునేంత వరకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. తక్షణావసరాల కోసం వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను మంత్రి సురేఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో భారీ వాహనం నడుపుతుండటంతో అది అదుపు తప్పి ఆటోలో వెళ్తున్న వారి పై పడటంతో ప్రమాదం జరిగినట్లుగా అధికారులు మంత్రికి తెలిపారు. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రమాదస్థలంలోనే మరణించగా, ఇద్దరు గాయాలతో ఎంజిఎం లో చేరినట్లుగా వివరించారు.మృతుల కుటుంబాలను మంత్రి సురేఖ ఓదార్చారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. మంత్రిగారి వెంట వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పలు శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదం



**వరంగల:** వరంగల్ మామునూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో.. రెండు.. ఆటోలలో 11 మంది ప్రయాణిస్తుండగా నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఏడేళ్ల బాలుడు.

ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. కాగా ఇందులో. ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా. మరో నలుగురు . గాయాలతో చికిత్స పొందుతున్నారు.

. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని.. జిల్లా కలెక్టర్ స్వయంగా.. పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని.. ఎంజీఎం.. వైద్యులకు సూచించారు

# లోక కళ్యాణం కోసమే శ్రీ సుదర్శన యాగం

**ఆధ్యాత్మిక కేంద్రం నంద్యాల**
**సనాతన ధర్మమే భారతీయుల మనో బలం.**
**21 హెూమాలు, 300 మంది దంపతులచే భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన, శ్రీ సుబ్రహ్మణ్యం యాగం**
**– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**నంద్యాల:** సనాతన ధర్మమే భారతీయుల మనో దైర్యం, బలం అని , దృష్టి ధోషాలు, నర దృష్టి, శత్రు బాధలు, చెడు కలలు, అనారోగ్య సమస్యలు, అంతుచిక్కని మనో వ్యధ, తదితర రుగ్మతలకు ఔషదంగా, విశేష రీతిలో ఉపాసించే దైవం శ్రీ సుదర్శ మూర్తి అని, సర్ప, కాలసర్ప, సంతాన, పితృ, రాహు, కేతు ధోషాలు తొలగించి విశేష ఫలితాన్ని, జ్ఞానాన్ని అనుగ్రహించే దైవం శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి అని, ప్రీతిగా, అష్టనాగ, అశ్లేషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్యం యాగం లోక కళ్యాణం కోసం సత్సంకల్పంతో నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో ఐదు రోజులుగా ఆలయ చైర్మన్ సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మధుసూదనరావు, ప్రధాన అర్చకులు యాదవల్లి కార్తికేయ శర్మల పర్యవేక్షణలో 21 హెూమాలు, 300 మంది దంపతులచే ఈ మహా యజ్ఞం, శ్రీ సుదర్శన యాగం నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నవ నందులు, నవ నరసింహ క్షేత్రాల నిలయం, అష్టదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వరుడుతో పాటు అనేక శైవ, వైష్టవ క్షేత్రాలు, నందవరం శ్రీ చౌదేశ్వరీ దేవి తదితర అమ్మవారి ఆలయాలకు నంద్యాల జిల్లా ప్రసిద్ధి అని, నంద్యాల పట్టణం పవిత్రమైన పుణ్యభూమి అని, జిల్లాలోని నూటికి 98 శాతం మంచివారి దీవెనలతో తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి ని నంద్యాల ఎంపీ గా గెలిపించారని జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

ఆదివారం నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ మహా సుదర్శన యాగ పూర్వక అష్ట నాగ అశ్లోషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్య యాగ పూజలలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం పూర్ణహుతి క్రతువులో పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికి యాగం అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**-ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్- హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి**




**వరంగల్:** వ్యవసాయ రంగంలో రైతువ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తూ, దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్రలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను దేశ రైతాంగం ఐక్యంగా ప్రతిఘటించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) వరంగల్- హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు.ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) దేశవ్యాప్త నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో ఏ.ఐ.యు.కే.ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని, కార్యకలాపాలను ప్రైవేట్ కార్పొరేట్ మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగావ్యవసాయ మార్కెట్ జాతీయ విధాన ముసాయిదాను విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశ వ్యవసాయ రంగానికి చాలా ప్రమాదకరమని, రైతుల యొక్క భూమిని, పంటను మరియు స్వేచ్ఛ మార్కెట్లను అన్నింటిని దూరం చేసి, కార్పొరేట్ కబంధహస్తాల్లోకి అప్పగించే చర్యలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రైతు వ్యతిరేక ముసాయిదాను వెంటనే మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం 60 రోజులుగా పంజాబ్ రైతు శ్రీ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేస్తున్న నిరాహార దీక్షను విరమింప చేసే చర్యలు మోడీ ప్రభుత్వం చేపట్టాలని కోరారు.

మోడీ ప్రభుత్వం సబ్కా సాథ్, సబ్కా వికాస్, అంటూ చేసే ప్రచారం దేశంలోని కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే వర్తిస్తున్నదని, కార్మిక, కర్షకుల సంక్షేమాన్ని, ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

మోడీ ప్రభుత్వం దేశ రైతంగానికి గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సూచనలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే దేశంలోని రైతులందరినీ ఐక్యం చేసి మరోసారి ఢిల్లీని దిగ్బంధిస్తామని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) జిల్లా కోశాధికారి మైదం పాణి, టి.యు.సి.ఐ. జిల్లా నాయకులు అర్షం అశోక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రు, లక్ష్మక్క, సుగుణ, యాకలక్ష్మి, ఎల్లమ్మ, కుమారస్వామి, సతీష్, సుధాకర్, ఐలయ్య పాల్గొన్నారు.

# హన్మకొండ జయా కాలేజిలో 76 వ గణతంత్ర వేడుకలు







**హన్మకొండ :** భారత దేశ 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భముగ హన్మకొండ జయ నర్సింగ్ కాలేజి లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఏఐసిసి సభ్యులు సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసారు. ఈ సందర్భముగ బొద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్నివర్గాల సబ్బండ జాతి ప్రజలు దేశంలో పెద్ద పండుగలాగ జరుపుకొనేవి రెండే రెండు ఒకటి స్వాతంత్ర్య దినోత్సవం, రెండువది గణతంత్ర దినోత్సవ మని మాట్లాడుతూ వాటి ప్రాముఖ్యతలు ఈనాటి తరాలకు తెలియపరచుటకు వాటిని రక్షించుటకు కొరకు ఈ నాటి యువతరం ఆదర్శంగా ఉండి సమాజంలో ఒక బాధ్యత వహించావని కోరారు. భారత దేశ మ్నెట్ట మ్నెదటి ప్రధాన మంత్రి కీశే గౌరవ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ప్రముఖ స్వాంతత్ర సమరయోధులు దూర ద్రుష్టితో దేశం కోసం ప్రజల కోసం సమ సమాజ నిర్మాణం కోసం అట్టడుగు స్థాయి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరియు స్వాతంత్ర్య పరిరక్షణ కోసం దేశం మూడు పువ్వులు ఆరు కాయలు గా విరా జిల్లుటకు ప్రజలకోసం ప్రజా హక్కులకు కోసం ఎలాంటి విఘాతం ఏర్పడకుండా ప్రజా పరిపాలన రాజ్యాంగాన్నికి లోబడి చక్కటి పరిపాలను అందించాలని అందుకోసం పటిష్ట పునాదిని పూజ్య బాపూజి గాంధీ మహాత్ముడి సూచనలతో బాబాసాహెబ్ అంబేత్కర్ అధ్యక్షతన మేధావులతో జంబో కమిటీని ఏర్పాటు చేసి ప్రపంచం మొంతం కలియ తిరిగి ప్రజా హక్కులు , ప్రజా పరిపాలనలు భారత దేశంలో అమలు పరచుటకు మంచి వాటిని గుర్తించి మన రాజ్యాంగాన్ని చరించమని ఏర్పాటు చేయడం వలన ఈ నాడు మన భారత దేశం ప్రపంచం లో మంచి ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకు పోతుందని కొనియాడారు. అనంతరము గణతంత్ర దినోత్సవ సందర్భముగ నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విధ్యార్థిని విధ్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో కాలేజి కోఆర్డినేటర్ ఇబ్రహిమ్ ప్రిన్సిపాల్సు కవిత, ప్రియాబుల్ మరియు జిల్లా కాంగ్రేసు కార్మిక సంఘ అధ్యక్షులు కూర వెంకట్, రాష్ట్ర యువజన కాంగ్రేసు నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి , 8వ డివిజన్ కాంగ్రేసు అధ్యక్షులు తక్కల్లపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల, తిరుపతి అభివృద్ధికి విజన్ 2047 : టీటీడీ ఈవో



**తిరుమల :** తిరుమల ,తిరుపతి అభివృద్ధికి విజన్ -2047ను తయారు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డుల నిర్మాణం, సబ్ వే ల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండ్, పాత సత్రాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

టీటీడీ నిర్వహణలోని అన్ని ఆలయాలలో జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్య కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఫిబ్రవరి 4న రథసప్తమికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ వద్ద ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాలలో వినియోగించే నెయ్యి నాణ్యతను పూర్తి స్థాయిలో గుర్తించేలా అత్యాధునిక పరికరాలతో ల్యాబ్‌ను త్వరలో ప్రారంభిస్తున్నామని, ఇందుకోసం రూ.70 లక్షల విలువైన రెండు యంత్రాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు విరాళంగా అందించిందని వెల్లడించారు.

# కమిషనర్‌ని సస్పెండ్ చేసేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తా: అప్పిరెడ్డి



**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ తాగి విధులు నిర్వర్తిస్తూ.. బీఆర్ఎస్ నాయకులపై దౌర్జన్యం చేస్తున్న కమిషనర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని ఆందోళనలు కొనసాగుతున్నాయి. నేరేడుచర్ల మున్సిపల్ ఆఫీసు ఎదుట డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి రెడ్డి ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డిపై వ్యక్తిగతంగా దూషించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అవినీతి కమిషనర్ అశోక్ రెడ్డి పై చర్యలు తీసుకొని విచారణ జరిపించాలన్నారు.ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, కారుతో గుద్ది అంతమొందించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గతంలో ఒకటి, రెండు బిల్లులు పెండింగ్ ఉన్నాయని, దాని గురించి అడగడానికి వస్తే.. నీకు మునిసిపాలిటీలో ఏం పని బయటకు వెళ్లమని మాటలకి చెప్పలేని విధంగా దుర్భాషలాడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ప్రజాప్రతినిధులకే గౌరవిం ఇవ్వకపోతే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు.. ప్రభుత్వ ఉద్యోగిలా కాకుండా ఓ రాజకీయ పార్టీ నాయకుడిలా వ్యవహరించాడన్నారు. అటువంటి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అకారణంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కమిషనర్‌ని సస్పెండ్ చేసేంతవరకు నిరీక్షణ దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.

# ప్రతి పౌరుడిపై రాజ్యాంగాన్ని పాటించాల్సిన బాధ్యత: సీజే జస్టిస్ సుజయ్ పాల్



**హైదరాబాద్:** రాజ్యాంగాన్ని పక్కాగా పాటించడంతోపాటు రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. రాజ్యాంగ రూపకర్తలు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైకోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. హైకోర్టులో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని వెల్లడించారు. 10 జిల్లా కోర్టుల్లో డిజిటలైజేషన్ చేశామని తెలిపారు. ఇటీవల హైకోర్టు, జిల్లా, తాలూకా కోర్టుల్లో కక్షిదారుల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.హైకోర్టు నూతన భవనానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. అధునాతన సౌకర్యాలతో ఈ భవనం ఉంటుందని చెప్పారు. పెండింగ్ కేసులు న్యాయమూర్తులకు సవాల్ లాంటివని వెల్లడించారు. న్యాయవాదుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. గతేడాది జనవరిలో 2.31 లక్షల పెండింగ్ కేసులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్యను 2.29 లక్షలకు తగ్గించిచామన్నారు. కీలక కేసుల వాదనలు, ప్రఖ్యాతిగాంచిన లాయర్లను యువ న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# విజయసాయి రెడ్డి రాజీనామాపై వైసీపీ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి రాజీనామాపై అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానని స్వయంగా విజ యసాయి చెప్పారని తెలిపారు. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో జగన్‌కు తెలుసని, ఆయనొక టార్చ్‌బేరర్ అని అన్నారు. నాయకుల మీద రాజకీయంగా ఒత్తిడి ఉంటుందని, కొంత మంది తట్టుకుంటారు. మరి కొంతమంది తట్టుకొని నిలబడలేరని పేర్కొన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో లేదని, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల హక్కులను వైసీపీ కాపాడుతుందని వెల్లడించారు. దావోస్ పర్యటనలో చంద్రబాబుపర్యటించి పెట్టుబడులు రాకపోయేసరికి మాట మార్చారని దుయ్యబట్టారు.

# భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అంబేద్కర్, జాతీయ జెండాకు అవమానం..



**యాదాద్రి భువనగిరి :** గణతంత్రం రోజున భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అంబేద్కర్‌కు, జాతీయ జెండాకు అవమానం జరిగింది. భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటం లేకుండా జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎగరవేశారు. దీంతో అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంపై బీఆర్ఎస్, వ్యక్తం చేశాయి.

# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.. ఆకట్టుకున్న శకటాలు..

**ఢిల్లీ :**దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది.వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే



జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు. అనంతరం హెలికాప్టర్‌లు ఆకాశం నుంచి పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేషియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం ఈ కవాతులో పాల్గొన్నది. మరో 190 మంది సభ్యుల బృంధం మార్చ్ నిర్వహించింది.లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ శరత్‌తోపాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్ సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటాన్ని రూపొందించారు.75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. స్మారకం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

# ఢిల్లీలో హంగ్ పార్టీలకు ఖంగ్ ?

**ఢిల్లీ :**ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాడ్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు.మరో పది రోజులలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం డెబ్బై స్థానాలు ఉండే శాసనసభకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతోంది. అదే నెల 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది.

అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య హోరాహోరీగా పోటీ నడుస్తోంది. మధ్యలో కాంగ్రెస్ కూడా చేరింది. ఆ పార్టీకి కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలం ఉంది. పదిహేనేళ్ళ పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ కి కొన్ని వర్గాలలో బలమైన ఓటు బ్యాంక్ ఉంది.దాంతో కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో త్రిముఖ పోరు సాగుతోంది. కాంగ్రెస్ ఈ భీకరమైన పోరులో గెలుస్తుందా అంటే ఏమో తెలియదు కానీ ఆ పార్టీ ఓట్లు గణనీయంగా పట్టుకుని పోతే అది అంతిమంగా ఆప్ అధికారానికి చేటు తెస్తుంది అని అంటున్నారు.ఇక బీజేపీ విషయం తీసుకుంటే 2020 అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి బలాన్ని బాగా పెంచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న ప్రచారం ఈసారి ఢిల్లీ వీధులలో



మారు మోగుతోంది. దాంతో గతం కంటే బీజేపీకి ఎక్కువ ఆదరణ దక్కుతోంది. అయితే అది అధికారం దక్కించుకేటంతగా ఉంటుందా అన్నది చర్చగా ఉంది.ఇక ఆప్ గత పన్నెండేళ్ళుగా నాన్ స్టాప్ గా అధికారంలో ఉంది. ఆ పార్టీ విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు ఈసారి ఆప్ కి బదులుగా బీజేపీని ఎన్నుకోవాలని భావిస్తున్న వర్గాలు పెరిగాయని చెబుతున్నారు. కేజ్రీవాల్ క్రేజ్ కూడా గతంతో పోలిస్తే తగ్గుతోంది.ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాడ్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. అయితే గతంలో దక్కిన 60కి పైగా సీట్లు ఈసారి దక్కకపోయినా సగానికి సగం అయినా ఆప్ కి వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి.అదే కనుక జరిగితే మాత్రం ఢిల్లీలో మ్యాజిక్ ఫిగర్ అయిన 36 సీట్లు ఏ పార్టీకి దక్కే సూచనలు ఉండవని అంటున్నారు. అపుడు హంగ్ రావచ్చు అని చెబుతున్నారు. కొన్ని సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. అయితే ఆప్ కి ఏ ముప్పయి సీట్లో దక్కి కాంగ్రెస్ కి ఆరేడు సీట్లు దక్కినా ఆప్ కాంగ్రెస్ కలసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అని అంటున్నారు.అదే సమయంలో బీజేపీకి మాత్రం హంగ్ వస్తే ఆ చాన్స్ అసలు ఉండదని అంటున్నారు. బీజేపీ కచ్చితంగా 36 సీట్లకు పైగా తెచ్చుకుంటేనే అధికార పీఠం ఎక్కగలదు. మరి కాంగ్రెస్ ఇక్కడ రాజకీయం మార్చడానికి తగిన భూమికను పోషిస్తోంది. కాంగ్రెస్ తాను బలపడి కొన్ని సీట్లు సాధిస్తే అది ఆప్ కి సహాయంగా ఎన్నికల తరువాత మారవచ్చు. అలా కాకుండా తాను గెలవకుండా ఓట్లు భారీగా చీలిస్తే మాత్రం అది బీజేపీకి ప్లస్ అవుతుంది. అపుడు ఆప్ అధికారానికి దూరం అవుతుంది అని అంటున్నారు. ఈ విధంగా ఢిల్లీ రాజకీయ సమీకరణలు ఉంది.

# ఆలస్యం చేశాడని క్యాబ్ డ్రైవర్ పై మహిళ దాడి

**ముంబై :** ముంబై ఎయిర్ పోర్టు నుంచి ఇటీవల ఓ వీడియో వైరల్ గా మారింది. విమానం తప్పిపోయిందనే కారణంతో ఓ మహిళ ఓలా క్యాబ్ డ్రైవర్ పై దాడికి పాల్పడిందిఇటీవల కాలంలో హింసకు పాల్పడటం ద్వారా తమ కోపాన్ని ప్రదర్శించే ఘటనలు ఎక్కువగా తెరపైకి వస్తున్నాయి. అవతలి వ్యక్తి తమకంటే హోదాలోనో, స్థోమతలోనో తక్కువ వారిగా అపినిస్తే వెంటనే చేయి చేసుకోవడం పరిపాటిగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో తాజాగా ఎయిర్ పోర్టుకు ఆలస్యంగా తీసుకెళ్లాడని ఆరోపిస్తూ క్యాబ్ డ్రైవర్ పై మహిళ దాడికి పాల్పడింది.అవును... ముంబై ఎయిర్ పోర్టు నుంచి ఇటీవల ఓ వీడియో వైరల్ గా మారింది. విమానం తప్పిపోయిందనే కారణంతో ఓ మహిళ ఓలా క్యాబ్ డ్రైవర్ పై దాడికి పాల్పడింది. ఎక్స్ లో షేర్ చేయబడిన ఈ వీడియోలో.. డ్రైవర్ పై కోపంతో ఊగిపోతూ అతడిని తన్నడం, కొట్టడం.. ఫ్లైట్ మిస్ అయిపోవడానికి అతనిపై నిందలు వేయడం కనిపిస్తుంది.వాస్తవానికి ఆమె ఇంటి నుంచి ఆలస్యంగా బయలుదేరినట్లు చెబుతున్నారు. అయితే.. ఆ కారణంగా ఆ మహిళ తన ఫ్లైట్ మిస్ అయితే.. ఆమె తన తప్పును అంగీకరించకుండా,


దాన్ని కప్పిపుచ్చుకుంటూ క్యాబ్ డ్రైవర్ పై తన ప్రతాపాన్ని చూపింది.. ఇది అతడి నిర్లక్ష్య ఫలితం అంటూ మండిపడింది.దీంతో... ముంబై ట్రాఫిక్ పై అవగాహన ఉన్నవారి ఎవరైనా కాస్త ముందుగానే బయలుదేరాలన్న ఇంగితం ఆమె కలిగి లేనట్లున్నారని అంటున్నారు. ఈ సమయంలో క్యాబ్ డ్రైవర్ పై ఆమె ప్రవర్తన దూకుడుగా ఉండటమే కాకుండా.. చాలా అగౌరవంగా కూడా ఉంది. ప్రస్తుతం ఈ వీడియోలో ఆ మహిళ ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సమయంలో నిత్యావసర సేవలు అందించేందుకు ఎక్కువ గంటలు



పనిచేసే ఇలాంటి వారి విషయంలో ఈ తరహా చర్యలు ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. వీటిపై స్పందిస్తున్న పోలీసులు.. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# మీర్ పేట మాధవి మర్డర్ కేసులో మరిన్ని దారుణ నిజాలు

**మీర్ పేట:**ఈ హత్య ఉదయం 6-7 గంటల మధ్యలో జరిగిందని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.సంచలనంగా మారిన మీర్ పేట మాధవి మర్డర్ విషయంలో మరిన్ని దారుణ నిజాలు వెలుగు చూశాయి. పోలీసుల విచారణలో భార్యను హత్య చేసినట్లుగా నిందితుడు ఒప్పుకున్నప్పటికి.. దానికి సంబంధించిన ఆధారాలు.. సాంకేతిక రుజువుల్నిసేకరించటం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో అత్యాధునిక టెక్నాలజీని వాడుకున్న పోలీసులు.. ఎట్టకేలకు ఈ దారుణ హత్య కేసు విచారణలో పురోగతి సాధించినట్లుగా చెబుతున్నారు. పక్కా ప్లాన్ తో.. అత్యంత కిరాతకంగా భార్యను హత్య చేయటం ఒక ఎత్తు అయితే.. ఆమె శరీరాన్ని మాయం చేసేందుకు ఎంచుకున్న మార్గం మాత్రం నోటి వెంట మాట రాకుండేలా




చేసిందని చెప్పాలి.కనుమ పండుగ రోజు ఉదయాన్నే భార్య వెంకట మాధవిని భర్త గురుమూర్తి హత్య చేసినట్లుగా గుర్తించారు. ఈ హత్య ఉదయం 6-7 గంటల మధ్యలో జరిగిందని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతరం భార్య డెడ్ బాడీని మాయం చేసేందుకు పథకాన్ని సిద్ధం చేసుకున్న నిందితుడు.. ఆపై తన ప్లాన్ ను అమలు చేయటం ప్రారంభించారు. భార్య శరీరాన్ని ఐదారు ముక్కలుగా నరికేసి.. అనంతరం బాత్రూంలోని బకెట్ లో ఒక్కొక్కటిగావేయటం.. వాటిని వాటర్ హీటర్తో పెద్ద ఎత్తున ఉడికించి.. అనంతరం ఎముకల్ని వేరు చేశాడు. ఆ ఎముకల్ని గ్యాస్ పొయ్యి మీద మంటల్లో కాల్చేశాడు. అనంతరం వాటిని విరగొట్టాడు.అలా ఉదయం నుంచి రాత్రి వరకు ఇదే పనిలో మునిగిపోయిన గురుమూర్తి.. చివరకు భార్య శరీరాన్ని మాంసం ముద్దగా మార్చేసి.. చెరువులో కలిపేశాడు. తర్వాత ఇంటికి వచ్చి.. ఇల్లు మొత్తాన్ని శుభ్రంగా కడిగేశాడు. అయితే.. కనిపించనిగుర్తించటంతోపాటు..సేకరించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రవక్తను దూషిస్తూ పోస్టులు.. నలుగురికి మరణశిక్ష..

**పాకిస్థాన్:**ఇంతకు వారు చేసిన ఘోరమైన నేరం ఏమంటే.. మహమ్మద్ ప్రవక్తను.. ఆయన భార్యలను తప్పు పెడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.మత విశ్వాసాలు దెబ్బ తీసేలా వ్యవహరించినా.. ఆ తరహాలో మాట్లాడినా.. చివరకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అదో పెద్ద నేరంగా మారుతోంది పాకిస్థాన్ లో. తాజాగా అలాంటి పనులకు పాల్పడిన నలుగురికి మరణశిక్ష విధిస్తూ అక్కడి న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. ఇంతకు వారు చేసిన ఘోరమైన నేరం ఏమంటే.. మహమ్మద్ ప్రవక్తను.. ఆయన భార్యలను తప్పు పెడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.ఇలాంటి చేష్టలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్న అక్కడి పోలీసులు.. వారిపై తీవ్ర నేరారోపణల్ని చేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం తాజాగా నలుగురికి మరణశిక్ష విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. కొందరికి 80 ఏళ్లు జైలుశిక్ష.. రూ.52 లక్షల జరిమానాతో పాటు ఇతర తీవ్ర శిక్షల్ని విధించింది లాహౌర్ కోర్టు.
నిందితులు మహమ్మద్ ప్రవక్తను.. ఆయన భార్యల్ని.. సహచరుల్ని నిందిస్తూ నాలుగు వేర్వేరు ఐడీలన నుంచి పోస్టులు పెట్టిన వైనం నిరూపితమైంది. పాకిస్థాన్ లో దైవాన్నీ.. మతాన్నీ దూషిస్తే తీవ్రమైన శిక్షలు విధించేలా కఠిన చట్టాలు ఉన్నాయి.ఇంతలా మతానికి ప్రాధాన్యతను ఇచ్చే దేశంలో.. మతపరంగా మైనార్టీలను.. ఇస్లామేతర వర్గాలకు చెందిన వారిని మాత్రం తీవ్రంగా వేధింపులకు గురి చేయటం.. చట్టాన్ని దుర్వినియోగం చేయటం లాంటివి చేస్తున్నారంటూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గతంలోనే ఆరోపించిన సంగతి తెలిసిందే. మతం ఏదైనా.. అన్ని మతాల్ని



సమానంగా చూసే ధోరణి లేకున్నా.. ఇతర మతాల్ని గౌరవించే తీరు పాకిస్థాన్ లో అస్సలు ఉండదన్న విమర్శలు బలంగా వినిపిస్తూ ఉంటాయి.

# పెళ్లికి నో చెప్పారని ప్రేయసి తండ్రిని చంపేశాడు

**నెల్లూరు :**తాను ప్రేమించిన అమ్మాయితో పెళ్లికి.. ఆమె తండ్రి ఒప్పుకోని కారణంగా అతడ్నిదారుణంగా చంపేసిన దుర్మార్గం నెల్లూరులో చోటు చేసుకుంది.ప్రేమ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న ధోరణి అంతకంతకూ ఎక్కువ అవుతోంది. నచ్చిన అమ్మాయిని సొంతం చేసుకోవటానికి దారుణాలకు పాల్పడుతున్న దుర్మార్గాలు పెరుగుతున్నాయి. తాజాగా చోటు చేసుకున్న క్రైం గురించి తెలిస్తే షాక్ కు గురి కావాల్సిందే. తాను ప్రేమించిన అమ్మాయితో పెళ్లికి.. ఆమె తండ్రి ఒప్పుకోని కారణంగా అతడ్నిదారుణంగా చంపేసిన దుర్మార్గం నెల్లూరులో చోటు చేసుకుంది. సంచలనంగా మారిన ఈ విషాద ఉదంతంలోకి వెళితే..నెల్లూరు శ్రీనివాస్ నగర్ లో మహబూబ్ బాషా అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆ ప్రాంతానికి చెందిన సాదిక్ అనే యువకుడు ఉంటున్నాడు. అతడు బాషా కుమార్తె ను మనసు పడ్డాడు.



అప్పటి నుంచి ఆమె వెంట పడుతున్నాడు. ఆమెను ప్రేమిస్తున్నానని.. పెళ్లి చసుకుంటానని చెప్పేవాడు. మొదట్లో అతడి ప్రేమను ఆమె నో చెప్పింది. ఆ తర్వాత మాత్రం ఒప్పుకుంది.ఇదిలా ఉండగా.. ఇటీవల సాదిక్ తాను ప్రేమించిన అమ్మాయి ఇంటికి వెళ్లాడు. తన ప్రేమ గురించి చెప్పి పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. అందుకు భాషా నో చెప్పారు. ఆ తర్వాత పలుమార్లు అతడి ఇంటికి వెళ్లిన సాదిక్ కు.. వరుసగా నో అన్న మాటే ఎదురైంది. దీంతో సాదిక్ కోపంతో రగిలిపోయేవాడు. దీంతో.. ప్రేయసిని పెళ్లి చేసుకోవటానికి అడ్డుగా ఉన్న ఆమె తండ్రిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు.ఇందులో భాగంగా కత్తిని కొన్న అతను.. పక్కా ప్లాన్ చేసుకొన్నాడు. కాపు కాచి భాషా మీద దాడికి పాల్పడి.. విచక్షణారహితంగా కత్తితో పొడిచేశాడు. తీవ్రంగా గాయపడిన భాషా.. రక్తపు మడుగులో గిలగిలా కొట్టుకొని ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ప్రేమించిన అమ్మాయిని సొంతం చేసుకోవటం కోసం ఆమె తండ్రిని ఇంత దారుణంగా హత్య చేయటం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇలాంటి తీరు భయాందోళనకు గురి చేస్తున్నాయి.

# అడ్డం వస్తున్నాడని లవ్వర్ తో కలిసి భర్తను ఏసేసింది!



**చిత్తూరు :**చిత్తూరు జిల్లా పిచ్చాటూరు మండల పరిధిలోని గజసింగ రాజపురానికి చెందిన 34 ఏళ్ల ఆంటోని.. 30 ఏళ్ల సుగంధ్రి ఇద్దరు భార్యభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు.. ఒక కొడుకు ఉన్నారు.బంధాలు.. అనుబంధాలు ఉత్త మాయ అన్న భావనకు గురి చేసే ఉదంతాలు అప్పుడప్పుడు వెలుగు చూస్తుంటాయి. తాజాగా వెలుగు చూసిన దారుణం ఆ కోవకు చెందిందే. తాము నడిపే అపవిత్ర బంధాల కోసం భర్తల్ని ఏసేసే భార్యామణుల ఉదంతాలు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకోవటం తెలిసిందే. తాజాగా చిత్తూరు జిల్లాలో ఈ తరహా దారుణం వెలుగు చూసింది.చిత్తూరు జిల్లా పిచ్చాటూరు మండల పరిధిలోని గజసింగరాజపురానికి చెందిన 34 ఏళ్ల ఆంటోని.. 30 ఏళ్ల సుగంధ్రి ఇద్దరు భార్యభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు.. ఒక కొడుకు ఉన్నారు. సుగంధ్రి స్వగ్రామం ఇరుగవాయి. ఆమెకు కొన్నేళ్లుగా తమ ఊరికి చెందిన 35 ఏళ్ల అరుళ్ రాజ్ తో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం తెలుసుకున్న భర్త.. ఆ అంశంపై గొడవ పడుతూ ఉండేవాడు. దీంతో.. వారింట్లో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి.ఈ విషయాన్ని ఆమె ప్రియుడితో మాట్లాడేది. చివరకు తమ బంధానికి అడ్డుగా వస్తున్న ఆంటోనిని ఏసేసే ప్లాన్ రచించారు. శుక్రవారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా భర్త నిద్ర పోతున్న వేళలో.. అతడి మెడకు తాడును బిగించి హత్య చేశారు. ఆ తర్వాత ఏమీ తెలీదన్నట్లుగా అదే ఇంట్లో నిద్ర పోయింది. పొద్దున్నే తన భర్త మద్యం తాగి వచ్చి ఇంటి బయట పడుకొని చనిపోయినట్లుగా శోకాలు పెడుతూ చెప్పుకొచ్చింది.ఆమె తీరుపై అనుమానం ఉన్న బంధువులు.. ఆమెను ప్రశ్నలు వేయటం.. అందుకు పొంతన లేని సమాధానాలు ఇస్తున్న క్రమంలో వారు పోలీసులకు సమాచారం అందించారు. వారు సీన్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆమెను కొన్ని ప్రశ్నలు వేయటం.. అందుకు ఆమె ఇచ్చిన సమాధానాలు ఆమెను పట్టుబడేలా చేశాయి. చివరకు పోలీసులు తమదైన విచారణకు ఆమె అసలు నిజాన్ని చెప్పేసింది.తాను.. తన ప్రియుడు కలిసి భర్తను చంపేసినట్లుగా ఒప్పుకొంది. దీంతో.. ఆమెను.. ఆమె ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు. తప్పుడు పనుల కోసం వారు చేసిన దారుణానికి ఒక నిండు ప్రాణం బలి కాగా.. ఈ బలుపు చేష్టలకు ఏ మాత్రం సంబంధం లేని ముగ్గురు చిన్నారులు ఇప్పుడు బాధితులుగా మారే దుస్థితి.

# జండూబామ్ రాసుకోండి.. టీ.పాలిటిక్స్ డైలాగ్ వార్

**హైదరాబాద్:** ప్రజల చేతిలో దెబ్బలు తిన్న కాంగ్రెస్ వారి కోసం జెండూ బామ్, జిందా తిలిస్మాత్ పంపుతున్నామని ప్రకటించింది.తెలంగాణలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్ పొలిటికల్ ఇంట్రెస్టింగ్ పుట్టిస్తోంది. గత కొన్నేళ్లుగా రోత భాషతో ఆరోపణలు, ప్రత్యారోపణలతో తిట్టుకునే నేతలు ప్రస్తుతం హుందా వ్యాఖ్యలతో విమర్శలకు దిగడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. చాలా కాలం తర్వాత వినసొంపైన భాష ప్రయోగిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భజన బృందం అదరగొట్టిందని రాష్ట్రానికి లక్షా 78 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చిందని ప్రభుత్వ వర్గాలు పొంగిపోతున్నాయి. ఈ విజయాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, వారి కోసం కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. అంతేకాకుండా హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ బ్యానర్లు పెట్టారు. అదే సమయంలో తాగండంటూ ప్రతిపక్షాన్ని ఉద్దేశించి




హోర్డింగులు ఏర్పాటు చేశారు. రాజకీయంగా ఈ హోర్డింగులు, బ్యానర్లు ఆసక్తి పుట్టించాయి. అంతేకాకుండా ముఖ్యమంత్రి తెచ్చిన పెట్టుబడులపైనా పెద్ద ఎత్తున చర్చ జరిగేలా చేశాయి. దీంతో వీటికి కౌంటరుగా బీఆర్ఎస్ నేతలు రంగంలోకి దిగారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్న కాంగ్రెస్ నేతలకు గ్రామసభల్లో ప్రజల నుంచి తిరుగుబాటు ఎదురవుతోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్.. ప్రజల చేతిలో దెబ్బలు తిన్న కాంగ్రెస్ వారి కోసం జెండూ బామ్, జిందా తిలిస్మాత్ పంపుతున్నామని ప్రకటించింది. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ గుంపు మేస్త్రీ కంపునోటిని కడుక్కోడానికి హార్పిక్ కూడా పంపుతున్నామని ప్రకటనలిచ్చింది. దీంతో ఇరుపక్షాల మధ్య డైలాగ్ వార్ పతాకస్థాయికి చేరింది.గత కొన్నేళ్లుగా తెలంగాణలో ఈ తరహా విమర్శలు కనుమరుగయ్యాయి. నేతలు పరస్పర దూషణలు, వ్యక్తిత్వ హననానికి దిగడంతో ప్రజలు నేతల భాషపై యావగించుకునే పరిస్థితి నెలకొంది. అయితే చాలా కాలం తర్వాత ప్రస్తుతం కాస్త వినసొంపైన భాషలో వ్యంగ్యాస్త్రాలు సంధించుకోవడం పట్ల అంతా ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. యాదృచ్ఛికంగా అయినా ఇరుపార్టీలు హాస్యాన్ని రంగరించి రాజకీయ విమర్శలు చేసుకోవడం స్వాగతించాల్సిన విషయమంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## విపక్షలపై నిరంతరం పోరాడాలి : ప్రకాష్ కారత్




**సంగారెడ్డి :** ప్రధాని మోదీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం నాయకుడు ప్రకాష్ కారత్ అన్నారు. జిల్లాలోని కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో ప్రారంభమైన సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహా సభలో పాల్గొని మాట్లాడారు. ఈ మహా సభల్లో సీతారాం ఏచూరి లేకపోవడం బాధాకరం అన్నారు. ఏచూరి లేని లోటును తీర్చాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందని పేర్కొన్నారు.రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్- పాలస్తీనా దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వం ఇజ్రాయెల్కి మద్దతిస్తుంది కానీ పాలస్తీనాని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. అమెరికా అన్ని దేశాలపై ఆధిపత్యం చెలాయించాలని కుయుక్తులు పన్నుతుందని ఆరోపించారు.
దేశాన్ని మొత్తం ఒకే మతానికి పరిమితం చేయాలని చూశారు. బిజెపి నిర్ణయాలతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. హిందుత్వ సిద్ధాంతం, కార్పొరేట్ శక్తులు అనే రెండు పిల్లర్లపై మోడీ ప్రభుత్వం ఆధారపడి ఉందని గుర్తు చేశారు. నూతన ఆర్థిక విధానాలు, సామాజిక అణిచివేత, కుల వివక్షపై పోరాడాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని బందీ చేసిన రేవంత్ రెడ్డి: దాసోజు శ్రవణ్

**హైదరాబాద్:** గణతంత్ర దినోత్సవ రోజున రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను కాంగ్రెస్ సర్కార్ ఘోర అవమానించింది. సచివాలం వద్ద ఉన్న 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని కాంగ్రెస్ పాలకులు పట్టిం చుకోలేదు. అంబేద్కర్ విగ్రహం పరిసరాలను కూడా శుభ్రం చేయకుండా నిర్లక్ష్యం వహించింది. రిపబ్లిక్ దే సందర్భంగా అంబేద్కర్కు



నివాళులర్పించేందుకు బీఆర్ఎస్ నేతలు వెళ్లారు. దీంతో లోపలికి వెళ్లకుండా నిర్వాహకులు గేటులుకు తాళాలు వేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గేటు వద్ద భైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించేందుకు వస్తే అడ్డుకున్నారని విమర్శించారు. అంబేద్కర్ స్ఫూర్తితో పాలన కొనసాగించాలనే ఉద్దేశంతో సచివాలయం వద్ద గత కేసీఆర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటుచేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వంతో కేసీఆర్పై ఉన్న కోపంతో అంబేద్కర్ను అవమానిస్తున్నారు. చారిత్రక విగ్రహం పరిసరాలను కూడా శుభ్రం చేయలేదన్నారు. దండేయాలన్న కనీస సోయి కూడా ఈ ప్రభుత్వానికి ఎందుకు లేదని ప్రశ్నించారు.అంబేద్కర్కు రేవంత్ రెడ్డిచేస్తున్న అవమానాన్ని చూస్తే బాధకలుగుతున్నదని చెప్పారు. దేశంలో సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు లభించాయంటే దానికి కారణం భారత రాజ్యాంగం. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాతకు ఇంత అవమానం చేస్తుంటే, ఈ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విగ్రహాలకు దండలు కూడా వేయరా అని నిలదీశారు. అంబేద్కర్ విగ్రహాన్ని రేవంత్ రెడ్డి బందీ చేశాడని మండిపడ్డారు. పాలకులు వస్తారు పోతారు.. అంబేద్కర్ చిరకాలం ఉంటారన్నారు. కేసీఆర్ కట్టించిన అంబేద్కర్ విగ్రహాన్ని పట్టింకోని రేవంత్ రెడ్డి.. సచివాలయంలో ఎందుకు కూర్చుంటున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గత పాలన వైఫల్యం కారణంగా రాష్ట్రం అప్పులపాలు : ఏపీ గవర్నర్



**అమరావతి :**గత వైసీపీ పాలనలో నాయకత్వ వైఫల్యం కారణంగా రాష్ట్రం అప్పులపా లయ్యిందని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా పని చేస్తోందని ప్రశంసించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా విజయవాడ మున్సిపల్ గ్రౌండ్లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు.గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే ప్రభుత్వ నినాదమని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ఒక గేమ్ ఛేంజర్ అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని వెల్లడించారు.గత ప్రభుత్వ పాలనలో లోపాలు, ఆర్థిక వైఫల్యం కారణంగా అప్పులు భారం పెరిగిందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు వివరించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమికి 93 శాతం మంది ఓటర్లు తీర్పునిచ్చారని అన్నారు.7నెలల పాలనలో ప్రజల నమ్మకాలకు అనుగుణంగా ప్రభుత్వం పనులు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తుందని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## చెన్నై విమానంలో ప్రయాణికుల మధ్య గొడవ.. బాంబులతో పేల్చేస్తామంటూ బెదిరింపులు..!



**చెన్నై :**కేరళలోని కొచ్చి నుంచి ఇండిగో విమానం 171 మంది ప్రయాణ తమిళనాడులోని చెన్నైకి శనివారం రాత్రి బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అమెరికా, కేరళకు చెందిన ఇద్దరు ప్రయాణికుల మధ్య గొడవ మొదలైంది. ఈ గొడవ చివరకు బాంబు బెదిరింపుల దాకా వెళ్లింది. తమ వద్ద బాంబులు ఉన్నాయని.. విమానాన్ని పేల్చేస్తామంటూ బెదిరింపులకు దిగడంతో మిగతా ప్రయాణికులంతా షాక్కు గురయ్యారు. అక్కడ ఏం జరుగుతుందో తెలియక భయం భయంగా కాలం గడిపారు.బాంబు బెదిరింపు హెచ్చరికలను విమానంలోని పైలట్స్ ఎయిర్పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో చెన్నై ఎయిర్పోర్ట్లో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొన్నది. విమానం ల్యాండ్ అయ్యేందుకు ముందే భద్రతా బలగాలతో అత్యవసర పరిస్థితుల్లో చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. విమానం ఎయిర్పోర్ట్లో ల్యాండ్ అయ్యాక ప్రయాణికులను దింపేశారు. ఎలాంటి ప్రమాదం లేకుండా విమానం సేఫ్గా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.ఆ తర్వాత విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రతా బలగాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ఆదివారం తెల్లవారు జామున వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించనట్లు సమాచారం. చివరకు ఎలాంటి బాంబు లేదని తేలడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆ తర్వాత ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా.. గతంలోనూ పలుసార్లు విషయం తెలిసిందే.

## మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కన్నుమూత..



**హైదరాబాద్:** మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్ సత్యనారాయణ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం సంగా రెడ్డిలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా, టీజీపీఎస్సీ సభ్యుడిగా పనిచేశారు. 2007లో కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2008లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా పని చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతిపట్ల సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టుగా, ఎమ్మెల్సీగా, టీజీపీఎస్సీ సభ్యుడిగా తనదైన ముద్రవేశారన్నారు. బీఆర్ఎస్‌కు ఆయన సేవలు చిరస్మరణీయమని చెప్పారు.సత్యనారాయణ మృతిపట్ల మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో సత్యనారాయణ పాత్ర మరువలేనిదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు.. జాతీయ జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..



**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక. రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ చేశాం. 25 లక్షల మందికిపైగా రైతుల రుణాలు మాఫీ చేశాం. ప్రజా ప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తుంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానాకాలంలో 1.59 కోట్ల టన్ను ధ్యానం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4500 కోట్లు ఆదాచేశామని చెప్పారు. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనిర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ అన్నారు.

## భారత ప్రజలకు అమెరికా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత దేశ ప్రజలకు అమెరికా శుభాకాంక్షలు తెలిపింది. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సహకారం అందిస్తామని వెల్లడించింది. భారత్, అమెరికా మధ్య భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య పునదిగా గుర్తింపు పొందాడాన్ని నమ్ముతామని పేర్కొన్నారు.భారత్-అమెరికా ప్రజల మధ్య శాశ్వతమైన స్నేహం, సహకారం మన ఆర్థిక సంబంధాలను ముందుకు నడుపుతుందుని విశ్వసిస్తున్నామని చెప్పారు. అంతరిక్ష పరిశోధనలతో సహా రానున్న సంవత్సరాల్లో మన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు అధికారులది కీలక పాత్ర : ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్ :** ప్రజా సంక్షేమంలో పాలకులతో పాటు అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. రిపబ్లిక్ వేడుకలు పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వ్యాప్తంగా ఆదివారం మూడు రంగుల జెండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే కె.పి వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణల ద్వారా నేడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులపై ఉందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిల్స్ ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే దూలపల్లి పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ గరిసె నరేందర్ రాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో టి కృష్ణ తోపాటు పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ, సచివాలయ ఉద్యోగులకు ఏపీ సర్కార్ షాక్




**అమరావతి :** ఏపీ గ్రామ, సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సచివాలయాలను కేటగిరులుగా విభజించి , ప్రస్తుతమున్న ఉద్యోగులను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయాలను ఏ,బీ,సీ కేటగిరిగా విభజించింది. ఏ కేటగిరి సచివాలయల్లో ఉన్న సిబ్బందిని ఆరుకు, బీ కేటగిరిలో ఉన్న సచివాలయాలకు ఏడుకు , సీ కేటగిరిలో ఉన్న సచివాలయం ఎనిమిది మంది మాత్రమే ఉద్యోగులను ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది.గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఉద్యోగుల కుదింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . గ్రామ, వార్డు సచివాలయాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుఅధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పచ్చజెండా ఊపారు. కనీసం 2500 మందికి ఒక సచివాలయం ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించాలని పేర్కొన్నారు.

# పార్టీ మార్పు పై ఫుల్ క్లారిటీతో వైసీపీ ఎంపీ

**అమరావతి :**మొత్తానికి దీనికి ఫుల్ స్టాప్ పెడుతూ పిల్లి సుభాష్ చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. తాను వైసీపీని వీడను అని ఆయన స్పష్టం చేశారు.అదేంటో వైసీపీలో ఇపుడు ఎవరు పార్టీలో ఉంటారో ఎవరు బయటకు వెళ్తారో తెలియని అనిశ్చితి కొనసాగుతోంది. వైసీపీ సరిగ్గా తొమ్మిది నెలల క్రితం కంచుకోటగా ఉండేది. ఎంతో పటిష్టంగా కనిపించేది. ఓటమి అన్న మాటను కూడా ఎవరూ సీరియస్ గా పట్టించుకునేవారు కాదు.అది అతి విశ్వాసంగా మారి చివరికి వై నాట్ 175గా చేరి వైసీపీ పుట్టెను ముంచేసింది. 11 సీట్లకు పరిమితం చేసింది. వైసీపీకి దక్కిన ఆ ఘోర పరాజయం తరువాత ఈ రోజుకీ జీర్ణించుకోలేని స్థితిలోకి అధినాయకత్వం ఉంది అంటే ఇక లీడర్లూ క్యాడర్ గురించి చెప్పతరమా అన్నదే అందరి మాట.ఇక పార్టీ ఓటమి తరువాత జగన్ పెద్దగా జనంలోకి రావడం లేదు. పార్టీ యాక్టివిటీ కూడా తగ్గించేశారు. ఎక్కువ సమయం బెంగళూరులో ఉంటున్నారు. ఈ క్రమంలో నేతలు కూడా ఒక్కొక్కరుగా తమ దారి చూసుకుంటున్నారు. ఎవరికి వారుగా కీలక నిర్ణయాలు తీసుకుని వైసీపీని వీడుతున్నారు.ఈ నేపథ్యంలో వైసీపీ ఓడినా తమకు ఉన్న అతి పెద్ద సంఖ్యా బలం ప్రభావంతో



రాజకీయంగా నిలబడవచ్చు అని ఆశించిన రాజ్యసభ, శాసనమండలిలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అక్కడ వైసీపీకి ఉన్న మెజారిటీలు క్రమంగా కరిగిపోతున్నాయి. ఎమ్మెల్సీలు ఇప్పటికి ఒక అయిదారుగురు రాజీనామాలు చేశారు.రాజ్యసభ సభ్యుల లిస్ట్ విజయసాయిరెడ్డితో కలిపి నలుగురు అయ్యారు. ఇదే పరంపర కొనసాగుతుంది అని అంటున్నారు. దాంతో మిగిలిన ఏడుగురిలో ఎందరు మిగులుతారు అన్నది కూడా చర్చనీయాంశం అయింది. ఈ నేపథ్యంలో గోదావరి జిల్లాలకు చెందిన రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మీద కూడా పార్టీ మార్పు ప్రచారం జోరుగా సాగుతోంది. ఆయన పార్టీని వీడుతారని జనసేనలో చేరుతారని కూడా అంటున్నారు.మొత్తానికి దీనికి ఫుల్ స్టాప్ పెడుతూ పిల్లి సుభాష్ చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. తాను వైసీపీని వీడను అని ఆయన స్పష్టం చేశారు. తాను పార్టీని ఎందుకు వీడాలని కూడా ఆయన ప్రశ్నించారు. తన మీద కూడా ఎన్నో ఒత్తిళ్ళు ఉన్నాయని ఆయన అన్నారు. కానీ తాను పార్టీ పక్షానే ఉంటాను అని అంటున్నారు.పొరపాటున కూడా ఆ పని చేయను అని వైసీపీ పెద్దలకు ఊరటను ఇచ్చే ముచ్చటనే చెప్పారు. ఇక విజయ సాయిరెడ్డి పార్టీని వీడిపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డారని అన్నారు. ఆయన ఏ పరిషితులలో ఈ నిర్ణయం తీసుకున్నారో తెలియదు అన్నారు. ఇకపోతే పార్టీకి చెందిన ఎంపీ రాజీనామా చేస్తే తిరిగి ఆ సీటు తాము గెలుచుకోలేని స్థితిలో ఉన్నామని ఆయన చెప్పడం విశేషం. అవును వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. మొత్తానికి పిల్లి మొగ్గలు వేయను అని పిల్లి గట్టిగానే చెప్పారు. చూడాలి మరి వైసీపీలో తీసుకుంటారో.

# అమ్మాయిని రక్తం వచ్చేలా కొట్టిన అధికారి... షాకింగ్ వీడియో!



**హైదరాబాద్ :**ఇటీవల జరిగిన ఓ దాడి ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.విచక్షణ కోల్పోయో, మానవత్వం మరిచిపోయో, ఇంగితం వదిలేసో తెలియదు కానీ ఓ అమ్మాయిపై ఓ భద్రతా అధికారి విచక్షణా రహితంగా దాడి చేశాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తీవ్రంగా వైరల్ అవుతుంది. ఈ ఘటనపై నెటిజన్లు ఘాటుగా స్పందిస్తున్నారు. అమ్మాయిపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అవును... ఇటీవల జరిగిన ఓ దాడి ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. దీనికి సంబంధించి తెలుస్తున్న వివరాల ప్రకారం... వార్ధాలోని మహాత్మ గాంధీ ఇంటర్నేషనల్ హిందీ యూనివర్శిటీకి చెందిన సుధీర్ ఖార్కటే అనే భద్రతా అధికారి... రుచికా ఠాకరే అనే అమ్మాయిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనకు సంబంధించిన వ్యవహారం అంతా కెమెరాలో బంధించబడింది. ఈ వీడియోలో బైకర్, ఫిట్ నెస్ యాక్టివిస్ట్ అయిన రుచిక తన బైక్ పై నిలబడి ఉండగా.. ఈ సమయంలో కారులో వచ్చిన సుధీర్ ఖార్కటే ఆమెపైకి దూసుకెళ్లాడని.. దీంతో ఆమె కిందపడిపోయిందని అంటున్నారు. ఈ సమయంలో ఆమె తనకు కలిగిన అసౌకర్యంపై ప్రశ్నించే ప్రయత్నం చేసిందని అంటున్నారు.ఈ సమయంలో.. సుధీర్ తో పాటు అతని భార్యగా చెబుతున్న మహిళ కారులో నుంచి బయటకు వచ్చి ఆమెపై దాడి చేయడం ప్రారంభించారు. ఈ సమయంలో సంస్కారం మరిచిన, విజ్ఞత విడిచిన వ్యక్తిగా అన్నట్లుగా సదరు సుధీర్ అనే వ్యక్తి బాలిక ముఖ్యంపై కొడుతూ దాడి చేశాడు. ఈ దాడిలో ఆమె తీవ్రంగా గాయపడింది.. నోటి నుంచి రక్తం కారుతూ కనిపించింది.దీనికి సంబంధించిన వీడియో నెట్టింట ప్రత్యక్షమవ్వడం, వైరల్ అవ్వడం జరిగిపోయింది. దీంతో.. యూనివర్శిటీలో యువత సుధీర్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేయడం మొదలుపెట్టారని అంటున్నారు. ఈ సందర్భంగా అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వీడియోని ఇప్పటికే మిలియన్ మందిపైగా చూశారు!ఈ సమయంలో రుచికపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే సస్పెండ్ చేయాలని.. అతనితో పాటు అతడి పక్కనున్న మహిళపైనా కేసు బుక్ చేయాలని.. ఇంత స్పష్టమైన సాక్ష్యం ఉన్న అనంతరం ఈ విషయాన్ని పోలీసులు చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. అయితే.. ఇప్పటికీ అతడిపై చర్యలు తీసుకున్నట్లు తెలియడం లేదు!

# విజయసాయిరెడ్డి నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ గౌరవిస్తున్న వైసీపీ!

**అమరావతి :**ఈ పరిణామంపై ఒక్కొక్కరూ ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో సాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ స్పందించింది.వైసీపీ కీలక నేత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం ఇప్పుడు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై ఒక్కొక్కరూ ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో సాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ స్పందించింది. ఎక్స్ వేదికగా రియాక్ట్ అవుతూ.. ఆ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ గౌరవిస్తున్నట్లు తెలిపింది.అవును... మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం అటు పార్టీలోనూ ఇటు బయటా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈయన రాజినామాపై రకరకాల అభిప్రాయాలు, ఎన్నో రకాల విశ్లేషణలు, మరెన్నో భావానువాదాలు తెరపైకి వస్తున్నాయి. ఈ సమయంలో వైసీపీ అధికారికంగా స్పందించింది. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టింది.ఇందులో భాగంగా... "మేము మీ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ గౌరవిస్తాము.. పార్టీ ఆవిర్భావం నుంచి మీరు బలమైన మూలస్తంభాలలో ఒకరిగా ఉన్నారు. కష్టాలు,



విజయాలు రెండింటిలోనూ మీరు మాతో నిలబడే ఉన్నారు. ఇప్పుడు పార్టీ నుంచి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము" అని ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించింది వైసీపీ.ఇదే సమయంలో.. "హార్టీకల్చర్ లో మీ అభిరుచిని కొనసాగించడానికి.. రాజకీయాల నుంచి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తున్నాము.. పార్టీకి మీరు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. భవిష్యత్తులో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాము" అని వైసీపీ రియాక్ట్ అయ్యింది!కాగా... విజయసాయిరెడ్డి రాజీనామాపై రక రకాల అభిప్రాయాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా... సాయిరెడ్డిలాంటి వ్యక్తి పార్టీని రాజీనామా చేశారంటే అది చిన్న విషయం కాదని.. ఇదే సమయంలో వివేకా హత్య విషయంలో నిజం చెప్పారని.. మిగిలిన విషయాలు కూడా బయటపెట్టాలని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సూచించారు.
మరోపక్క... విజయసాయిరెడ్డి రాజీనామా సమయంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఎక్స్ లో ప్రత్యక్షమైన పోస్ట్ కూడా వైరల్ గా మారింది. ఇందులో భాగంగా.. "రాజకీయాల్లో అనుకోకుండా ఏదీ జరగదు.. ఒకవేళ జరిగితే, అది ఆ విధంగా ప్లాన్ చేయబడిందని మీరు పందేం కూడా వేయవచ్చు" అని ఫ్రాంక్లిన్ డీ. రూజ్ వెల్ట్ కొటేషన్ ను పోస్ట్ చేశారు కేతిరెడ్డి.దీంతో.. సరికొత్త సందేహాలు తెరపైకి వస్తున్నాయి. మరోపక్క ఇది జగన్ వ్యూహాల్లో భాగమని ఒకరంటే.. సాయిరెడ్డి త్వరలో కాషాయ కండువా కప్పుకుంటారని మరొకరు జోస్యం చెబుతున్నారు. ఈ సమయంలో.. వైసీపీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.

# 'బెంగళూరు ఈజ్ క్లోజ్డ్'సోషల్ మీడియాలో కొత్త రచ్చ!




**బెంగళూరు:**కర్ణాటకలో కన్నడ భాషపై అప్పుడప్పుడూ వివాదం నెలకొంటుండటం సంగతి తెలిసిందే.కర్ణాటకలో కన్నడ భాషపై అప్పుడప్పుడూ వివాదం నెలకొంటుండటం సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య గతంలో... "మనమంతా కన్నడిగులం.. వివిధ భాషలు మాట్లాడే ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు.. రాష్ట్రంలో నివసించే ప్రజలంతా కన్నడ మాట్లాడటం నేర్చుకోవాలి" అనే స్టేట్ మెంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.ఇదే సమయంలో రాష్ట్రంలో అన్ని సంస్థలపై 60శాతం సైన్ బోర్డులు కన్నడ భాషలోనే ఉత్తర్వులు జారీ చేశారు! కర్ణాటకలో నివశించే ప్రజలంతా కన్నడ నేర్చుకోవాలని, కన్నడలోనే మాట్లాడాలనే డిమాండ్లు, సూచనలు వినిపించిన పరిస్థితి. ఈ సమయంలో తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ గా మారింది. దీనిపై ఇప్పుడు కన్నడ భాషపై మరోసారి చర్చ మొదలైంది.అవును... "కన్నడ నేర్చుకోవడానికి ఇష్టపడని ఉత్తర భారతదేశం, పొరుగు రాష్ట్రాల ప్రజలకు బెంగళూరు మూసివేయబడింది" అని పేర్కొన్న ఓ పోస్ట్ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఇప్పుడు ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారగా.. దీనిపై తీవ్ర చర్చ నడుస్తుంది. ఇందులో భాగంగా. భాషను నేర్చుకోవడం అనేది అక్కడి సంస్కృతిని గౌరవించే మార్గమనే కామెంట్లు వినిపిస్తున్నాయి.మరోపక్క బెంగళూరు వంటి కాస్మోపాలిటన్ సిటీలో అటువంటి డిమాండ్ అర్థరహితం అనే వాదనలూ వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విషయంపై నెట్టింట చిన్నపాటి యుద్ధమే నడుస్తుంది.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రగతి సేవా సమితి కార్యాలయంలో 76వగణతంత్ర దినోత్సవ వేడుకలు



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కార్యాలయంలో 76వ, గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రగతి సేవా సమితి తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం జాతీయ జండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలేజ్ కో ఆర్డినేటర్ లందరు ప్రజలతో మమేకమై ప్రగతి సేవాసమితి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవ సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, ఏరియా కో ఆర్డినేటర్ భాషిపంగు వీరబాబు,విలేజ్ కో ఆర్డినేటర్ లు తప్పెట్ల సతీష్,మట్టే మహబూబ, కూరాకుల శ్రీకళ, జినక క్రిష్ణమూర్తి, పొదుపు సంఘాల నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి,శ్రీహరి



**26/1/2025/ నారాయణపేట జిల్లా :**మక్తల్ మండల కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మక్తల్ జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మరియు మండల తహసీల్దార్ గారి కార్యాలయంలో జరుగుతున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, మరియు ముఖ్య నాయకులు.

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో గణతంత్రం దినోత్సవ వేడుకలు



**షాద్ నగర్ జనవరి26:**రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థిని విద్యార్థులు సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద గణ తంత్రం దినోత్సవ సందర్భంగా పలు ప్రద ర్శనలు చేసి అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ మాస్టర్ ( బ్రూస్ లీ )మాట్లాడుతూ కుంగ్ ఫు శారీరక దృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి,బాల బాలికల ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కుంగ్ ఫు ని అందరూ ఆదరించి తమ తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలని మాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ మాస్టర్ (బ్రూస్ లీ) విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దక్షిణ ఆఫ్రికాలో అత్యంత ఎతైన శిఖరం అధిరోహించిన బోరంపేట వాసి



**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బోరంపేట్ కు చెందిన యువకుడు పలుపునూరి తులసి రెడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన పర్వతం అకోంకాగువా 6961 మీటర్ల అదిరోహించి జాతీయ జెండాను ఎగుర వేశాడు. ప్రపంచంలో కఠిన పర్వత శిఖరాలలో ఈ శిఖరం ఒకటిగా ఇప్పటికే పేరుగాంచింది.. మానసిక స్థిరత్వం , పట్టుదలతో తులసి రెడ్డి పర్వతారోహన ఈ నెల 22న మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేసాడు.. ఈయన గతంలో ఆఫ్రికా అత్యంత ఎత్తైన పర్వతలను కిల్లి మంజారో(5895) యూరప్ లో అత్యంత ఎత్తైన ఎల్బస్ పర్వతం(5642) శిఖరాలను కూడా అధిరోహించాడు. ఈ ఏడాదిలో ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహించి లక్ష్యాన్ని చేరుకుంటానంటున్నాడు.

## కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తేదీ, జనవరి 26, 2025-నిర్మల్:**



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది, పని పాఠశాలల విద్యా ర్థులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని**





**తేదీ, జనవరి 26, 2025-నిర్మల్ జిల్లా :**కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు నోటుబుక్స్, పెన్నులను బహుకరించారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# కాటమయ్య గుడి నిర్మాణానికి యాభై వేలు నూట పదహార్లు భారీ విరాళం అందజేసిన

**అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్**
**విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మి గౌడ్ కు ఆహ్వాన పత్రిక**
**అందజేసిన ఇంటికన్నె గౌడ కులస్తులు**



**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,,50,116/- (యాభై వేల నూట పద హార్లు రూపాయలు )రూపాయల భారీ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఇంటికన్నె గౌడ సంఘం అధ్యక్షుడు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటికన్నె గ్రామంలో గౌడ కులస్తులు 5 గుంటల స్థలంలో శ్రీ కంఠమహేశ్వరుడి గుడి నిర్మించుకుంటున్న విషయం తన దగ్గరకు వెళ్లి తెలియజేయగానే సమ్మయ్య గౌడ్ ఒక గౌడ కులస్తుడిగా మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులుగా వెంటనే స్పందించి గుడి నిర్మాణం కొరకు 50 వేల నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు...మేము అడగగానే వెంటనే మమ్మల్ని ఆదరించి మాపై ప్రేమతో మా గౌడ కులస్తుల అభివృద్ధికి తోడ్పడుతూ మాకు అండగా నిలబడడమే కాకుండా ఇంతటి సహాయాన్ని అందించడం గర్వించదగ్గ విషయమనీ,మాకు భరోసా కల్పిస్తున్న వ్యక్తి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మా గౌడ సంఘం తరఫున ఎల్లవేళలా అండదండలు ఉంటాయని,ఇటువంటి వ్యక్తినే ప్రజలు కావాలను కుంటున్నారని అన్నారు. అదేవిధంగా యూత్ అధ్యక్షులు నలమాస సందీప్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఎన్నో గుడి నిర్మాణాలకు విరాళాలు అందజేసి తన వంతు సహాయ సహ కారాలు అందిస్తున్న వ్యక్తి ఎలాంటి పదవులు లేకుండా మండల కేంద్రంలో ని ఏ గ్రామానికి చెందిన వారైనా వచ్చి అన్నా మాకు మీ సహాయం కావాలి అని అడగగానే ఏదో ఒక సహాయం రూపంలో విరాళాలు అందజేస్తున్న గొప్ప మనసున్న ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, అందరివాడు చిలువేరు సమ్మ య్య గౌడ్ అలాంటి వ్యక్తికి అన్నివేళలా మాతోపాటు అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోరుకు ంటూ మే ము కూడా వారికి తోడుగా ఉంటామని ఆయన చేస్తున్న సేవ లను కొనియాడుతూ సమ్మయ్య గౌడ్ ను అభినం దించి శాలు వాతో సన్మానించారు. అదేవిధంగా విగ్రహ ప్రతిష్టా పనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఇంటికన్నే గౌడ సంఘం ఉపా ధ్యక్షులు బుర్ర కుమా రస్వామి, కోశాధికారి కదిర రాజు, సభ్యు లు గంధసిరి చిన్న మల్లయ్య,దొమ్మటి రాజు,కదిరి శీను,కోతి బాల జగన్ గౌడ్,నల మాస సందీప్, గంధసిరి వెంకటేష్, గం ధసిరి మ ల్లేష్,వర్ధిల్లి రాజు,చిర్ర ప్రభాకర్,అంబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ

**బడుగు బలహీన వర్గాలు గర్వించదగ్గ విషయం**
**యెంకనోళ్ళ వెంకటేష్"లిబీజేపీ ఎస్సీ మోర్చ**
**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**షాద్ నగర్ జనవరి26:**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన పోరాట యోధుడు మన్యశ్రీ మంద కృష్ణమాదిగ కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు తో, గౌరవించడం గొప్ప విషయమని బలహీనవర్గాలకు స్ఫూర్తి నిచ్చే విషయమని అన్నారుమందకృష్ణ మాదిగ కృషి పోటాటం నిరుపేద ప్రజల చిన్నారుల గుండెకు సంబంధించిన రోగాల విషయంలో గత ప్రభుత్వాలు దిగొచ్చి,ఆరోగ్య శ్రీతో వారికి న్యాయం చేసిన ఘనత మందకృష్ణకి దక్కుతుం దని,విక లాంగులకు,వృద్దులకు పించన్ లు ఇస్తున్నారు అంటే ఆయన పోరాట చలవే అని అన్నారు ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపించి గత ముప్పై సంవ్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే ఎస్సీ వర్గీరణకు సుప్రీంకోర్టు లో అనుకూలంగా తీర్పు వచ్చిందని మున్ముందు మందకృష్ణ మాదిగకి మరిన్నో సత్కారాలు గౌరవాలు అందుకోవాలని, పేద ప్రజల ఉద్యమాలకు ముందుండి నడిపించే నాయకుడికి పద్మశ్రీ తో గౌరవించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృత్ఞతలు తెలియజేస్తూ శనివారం ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అద్యక్షులు పెంటగల్ల నరసింహ ఆధ్వర్యంలో షాద్ నగర్ ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తాపసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు గంగాపూరి సురేష్,నింగోళ్ళ జంగయ్య అద్యక్షులు ఎలికట్ట గుడ్డొళ్ళ యాదయ్య ఉపాధ్యక్షులు మేడిపల్లి యాదయ్య, కార్యదర్శి గుడ్డొల్ల కృష్ణయ్య గౌరవ అధ్యక్షులుఅచ్చగారి యాదయ్య,ముత్యాల రాములు, కొడవటి రామస్వామి సలహాదారులుయెంకనోళ్ళ వెంకటేష్, విజయ్ కుమార్,అంతిగారి నరేష్, శ్యామ్ కుమార్, శిఓల్ల యాదయ్య, ముత్యోల రాజు, ముత్యోల్ల మల్లేష్, గుడ్డోళ్ళ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ ఒక ఉద్యమ కెరటం! సామాజిక చైతన్యం

**మందకృష్ణ పద్మశ్రీ పురష్కారానికి ఎంపికైన**
**సందర్భంగా వారికి మా శుభాకాంక్షలు**
**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్ , కార్మిక సంక్షేమ**
**సంఘం. తెలంగాణ**



**షాద్ నగర్ జనవరి26:**కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన పద్మ అవార్డులలో పద్మశ్రీ అవార్డు తెలంగాణ ఉద్యమ కెరటం! తెలంగాణ ముద్దు బిడ్డ మందకృష్ణ మాదికకు స్థానం దక్కటం యావత్ తెలంగాణ మొత్తం సమాజానికి దక్కిన గౌరవంగా భావించాలి.షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ అనే అంశంతో అందరికీ తెలిసిన మంద కృష్ణ మాదిగ తన సంస్థ ఎజెండా అయిన వర్గీకరణ అనే అంశాన్ని అనేకసార్లు పక్కనబెట్టాడు. వృద్ధుల, వికలాంగుల పింఛన్ల పెంపుకోసం చేసిన పోరాటం అయితేనేమి, గుండె జబ్బు పిల్లలకు ప్రభుత్వమే వైద్యం చేయాలని చేసిన పోరాటమైతేనేమీ, తెలంగాణ ఉద్యమ కాలంలో గీతారెడ్డి కి కర్రు కాల్చి వాత పెట్టాలని కోదండరాం అంటే మొత్తం తెలంగాణకు ఉద్యమానికి నాయకుడు అనుకునే కోదండరాం తోనే క్షమాపణ చెప్పించడం అయితేనేమీ ఇవన్నీ తన సంస్థ మొదలైన ఆశయానికి భిన్నమైన అంశాలు. ఇవేవీ కేవలం మాదిగల కోసమే చేసినవి కావు.
“మంద కృష్ణ ఆ రోజు గుండె జబ్బు పిల్లలకోసం పోరాటం చేయకపోతే ఆరోగ్య శ్రీ అనే ఆలోచన వచ్చేది కాదు” అని అసెంబ్లీలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డే ఒప్పుకున్నాడు. తెలంగాణ ఉద్యమ కాలంలో చెరుకు సుధాకర్ మీద పీడీ యాక్ట్ పెడితే టీఆర్ఎస్ కన్నా ఎక్కువ దండోరా నే సభలు పెట్టింది. విమలక్క గా అందరికీ తెలిసిన అరుణోదయ విమలక్క ను జైల్లో పెట్టినప్పుడు సభలు దండోరా నిర్వహించింది.
మిగతా కులాల తోనూ, హక్కుల సంఘాల తోనూ కలసి నడవడం ద్వారా వర్గీకరణ అనే ప్రజాస్వామిక అంశానికి మద్దతు విశాల సమూహాల మద్దతు కూడగట్ట గలిగింది.మాదిగలకే ఎక్కువ అవకాశాలు వచ్చాయి అనే ఒక వాదన ఈ మధ్య మొదలైంది. ఎక్కువ అవకాశాలు పొందే మాదిగల నుండి మిగతా కులాలకు వాటా దక్కాలన్నా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాల్సిందేగా!? ఈ లాజిక్ ఎందుకో మర్చిపోతున్నారు.

# బెస్ట్ హెల్త్ సూపర్వైజర్ అవార్డు అందుకున్న జి. చిన్ని



**సూర్యాపేట :** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పీహెచ్సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లో సూపర్వైజర్గా పనిచేస్తున్న జి. చిన్ని బెస్ట్ హెల్త్ సూపర్వైజర్ అవార్డును కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఈ అవార్డును అందుకోవడం నాకు ఎంతో సంతోషకరంగా ఉంది. ఈ అవార్డు నా మీద మరింత బాధ్యతను పెంచింది. దీని ద్వారా నా విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రేరణ కలిగింది," అని పేర్కొన్నారు.

# బెస్ట్ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ ఆశ్రిత



**సూర్యాపేట :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఆశ్రిత గారు బెస్ట్ డాక్టర్ అవార్డును కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో స్వీకరించారు. డాక్టర్ ఆశ్రిత గారు పీహెచ్సీలోని సిబ్బందిని సమన్వయపరుస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో ముందంజలో ఉండడం వల్ల ఈ అవార్డుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "భవిష్యత్తులో ఏవిధమైన ప్రజారోగ్య సమస్యలు వచ్చినా, ఇదే సమర్థవంతంగా కలిసి పని చేస్తామని" పేర్కొన్నారు.

# డిండి లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**డిండి .** డిండి మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు,



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి శైలి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ తరఫున డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీనివాసులు,స్పోర్ట్స్ క్లబ్ వద్ద అధ్యక్షుడు బాద మోని శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వనస్థలిపురం:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంప్లెక్స్ లో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ మరియు హిందూ మహా రక్షక్ సేన ఆధ్వర్యంలో ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో దేశభక్తి గీతాలు, జాతీయ జెండా ఆవిష్కరణ, మరియు సాంస్కృతిక ప్రదర్శనలు, బైక్ ర్యాలీ ముఖ్య ఆకర్షణలుగా నిలిచాయి.బీజేపీ నాయకులు పోచంపల్లి గిరిధర్ జెండా ఆవిష్కరణ చేశారు.గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో హిందూ మహా రక్షక్ సేన వవస్థపక అధ్యక్షులు రఘునందన్, రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల అనిల్ రెడ్డి, తడకమల్ల రవికుమార్,ఎర్ర గిన్నెల సురేష్, సాయి కృష్ణ,సతీష్, శివమణి,కరుణాకర్ మరియు ప్రముఖులు సమాజ సేవకులు స్థానిక ప్రజలు హాజరయ్యారు.అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దేశభక్తి జెండాలతో అలంకరించబడిన బైక్లతో సాగింది. ర్యాలీలో పాల్గొన్న యువత "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" వంటి నినాదాలతో దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు.బైక్ ర్యాలీ ద్వారా జాతీయత, ఐక్యత మరియు యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే సందేశాన్ని అందించారు. ర్యాలీ కాంప్లెక్స్ నుండి ప్రధాన రహదారులు



గుండా రైతు బజార్ వరకు సాగి స్థానికులకు దేశభక్తి స్ఫూర్తిని మోసుకొచ్చింది.ర్యాలీ ముగింపు సందర్భంగా హిందూ మహారక్షక్ సేన రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల అనిల్ రెడ్డి యువతకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట :** బాలాజీ నగర్ లోని 15 వార్డు లో అంగన్వాడీ కేంద్రంలో జ్యోతి టీచర్ జెండా ఎగురవేసి విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జ్యోతి టీచర్ మాట్లాడుతూ విద్యార్థులకి దేశం పట్ల,సమాజం పట్ల,తల్లిదండ్రుల పట్ల,గురువుల పట్ల,గౌరవప్రదమైన భావం కలిగి ఉండాలనిచెప్పారు,ఈకార్యక్రమంలో అంగన్వాడీఆయాభాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఎస్ ఆర్ నగర్ :**
బాపు నగర్ బంజారా అసోసియేషన్ ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో ముఖ్య అతిథులు కిషన్ రాజ్ చౌహాన్ చైర్మన్ హైదరాబాద్ జిల్లా లీగల్ సెల్ ఆఫ్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. తర్వాత వారిని బాపు నగర్ బంజారా అసోసియేషన్ కమిటీ వారు సన్మానించారు. వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత,భారత రాజ్యాంగం,మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బాపు నగర్ బంజారా అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిసింగ్ జాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్ జాదవ్ సీనియర్ సిటిజెంట్స్ రూప్ సింగ్,రామ్ చందర్ మరియు కమిటీ సభ్యులు శంకర్,మేగు,జగన్ సింగ్,ఆర్ దీపక్,సచిన్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నాలుగు గ్యారెంటీ పథకాలు ప్రారంభం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా:డిసెంబర్ 26, :** బెజ్జూర్ మండల కేంద్రంలోని సుస్మీర్ గ్రామంలో ప్రభుత్వం నాలుగు గ్యారంటీ పథకాలను ప్రత్యేక అధికారి నదీమ్ ఆదివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భూమేశ్వర్, మండల అభివృద్ధి అధికారి గౌరీశంకర్, ఎస్సై కొట్టే ప్రవీణ్, ఏపీవోలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మారుతి ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**ఓదెల : జనవరి 26 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో మారుతి ఆటో యూనియన్ 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకొని, అనంతరం కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా రంగు ఆనంద్ గౌడ్,ఉ పాధ్యక్షునిగా జీడి శివరాజ్,ప్రధాన కార్యదర్శిగా ఎండీ మోయిన్,క్యాషియర్ గా అనం సతీష్,కార్యదర్శులుగా యాకూబ్ పాషా, యూసఫ్, ఎన్నుకోవడం జరిగింది. మా మీద నమ్మకం తో మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఆటో డ్రైవర్ కి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# సైదాబాద్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సైదాబాద్ :జనవరి 26,:** భాతరదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సైదాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి జాతీయ జెండాను ఎగరవేసి.. గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంట కృష్ణ, కావేటి రవి, టి.రామారావు, సంతోష్, మురళీధర్, శివ, శ్రవణ్ కుమార్, కపిల్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి: ఆదిత్య పరాశ్రీ గురువు

**నారాయణపేట: జనవరి 26 :** దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం, త్రిశక్తి పీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరాశ్రీ గురువు పిలుపునిచ్చారు. భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పెద్దజట్రం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన వేడుకలకు గురూజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.61 వేల విలువైన మైకు, బ్యాండులను ఫౌండేషన్ సభ్యులు పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మహనీయులు చూపిన మార్గంలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన గురూజీని, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులను పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నర్సింహులు, శివరాజ్, కృష్ణ, ఎం.సంతోష్, నర్సింహనాయుడు, వెంకటరావు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిల్, బాలప్ప, గోపాల్, వెంకటరెడ్డి, గ్రామస్థులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ లైనుమెన్ గా రతన్ సింగ్

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న రతన్ సింగ్

**పెద్దవూర: జనవరి 26, :** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో విద్యుత్ లైన్ మెన్ గా పని చేస్తున్న జటావత్ రతన్ సింగ్ కు ఉత్తమ లైన్ మెన్ గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ లైన్ మెన్ అవార్డును రతన్ సింగ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఉత్తమ లైన్ మెన్ గా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన విద్యుత్ ఉన్నతాధికారులకు, అధికారులకు, సిబ్బందికి రతన్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

# వాయిల సింగారం గ్రామంలో ఘనంగా 76 వ రిపబ్లిక్ డే వేడుకలు

**అనంతగిరి:జనవరి 26 :** మండలంపరిధిలోని వాయిల సింగారం గ్రామంలో 76వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా గ్రామపంచాయతీ దగ్గర, కోట గురుజుపై జాతీయ జెండాను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అనీల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ ఎగురవేయడం జరిగింది. ఈసంధర్భం గా ఆయన మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడలలో నేటి యువత నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి అక్షయ్ తేజ, గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు,వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, బొర్ర నవీన్, గురవయ్య, శీలం చిన సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు కంటు వేణు, బుడిగె శ్రీకాంత్, చాగంటి గోపి జకరయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై కి ప్రశంసపత్రం అందజేత

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 26,** బెజ్జూర్ మండలం ఎస్సై కొట్టే ప్రవీణ్ కు 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలల్లోనే సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, యువతకు వాలీబాల్ కిట్లు, మారుమూల ప్రాంతాలైన ఆదివాసి, గిరిజన గ్రామాలలో వివిధ అవగాహన సదస్సులు నిర్వహించి, మద్యపాన నిషేధం పై అవగాహన కల్పించి, ప్రజలకు అతి చేరువై, మన్నలను పొందారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మరియు అధికారులు ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ రాగాలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మేదర బస్తీలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాజమాన్యం అధిపతులు మల్లారపు వరప్ర సాద్ కవితలు ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పులమాల వేసి వేడుకలు ప్రారంభించారు. ప్లే స్కూల్ చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్సులు అలరించాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. స్టూడెంట్స్ స్టాఫ్ ల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్య, కౌసర్, సర్వేశ్వర రావు, రాంబాబు, రేష్మ, నౌషిన్, గౌరీ, శోభ, జ్యోతి, ధన లక్ష్మి, రాంసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ వాలంటీర్ గా ఉప్పులేటి గోపిక జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం



**మందమర్రి:**-జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి గోపిక ఉత్తమ వారింటీర్ గా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పట్టణంలోని శ్రీపతి నగర్ లో అక్షరాస్యత కేంద్రం, ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసి కోఆర్డినేటర్ గా సేవలందిస్తూ, వయోజన మహిళలు విద్య నేర్చుకునేలా ప్రోత్సహించడమే కాకుండా మహిళా సాధికారత కోసం ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అంది స్తున్నందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ ప్రశంస పత్రం అందుకున్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మందమర్రి:**-పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నూరు నియో జకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినటువంటి దినోత్సవం జనవరి 26 గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ అందరు ఐక్యతతో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజ్యాధికారం లక్ష్యంగా అందరు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగతి రంగనాథ్, రామిల్ల రాజేష్, గోపిశెట్టి రాజేష్, బోర్లకుంట రాజలింగం, గొల్లపెల్లి ఓదెలు, కర్రేవుల వినయ్, జస్వంత్, శౌర్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్న

## డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రెడ్యానాయక్



**:-మరిపెడ :**మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్ అధ్యక్షతన కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం.ముఖ్య అతిథిగా హాజరై కార్యక్ర మం లో పాల్గొన్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రెడ్యానాయక్ మానుకోట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావుప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప విషయం మాజీ ఎమ్మెల్యే.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేమాట్లాడుతూ.ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాప్రతినిధులకు గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన మరిపెడ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కౌన్సిల్ కు రావాలని కోరుకున్నారు. ప్రజలతో మమేకమై సేవ చేసే దృక్పథం ఉన్నవారిని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారని అన్నారు.

ఐదు సంవత్సరాల పాటు మరిపెడ పట్టణ ప్రజలకు సేవలు అందించిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అచ్యుత్ రావు కుడితి మహేందర్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుగులోతు వెంకన్న, గంధసిరి కృష్ణయ్య, అజ్మీరా రెడ్డి, రాంపెల్లి రవి గౌడ్, బోడ భాస్కర్, తాళ్లపల్లి రఘు, గండి మహేష్, ఉప్పల నాగేశ్వరావు, జాటోత్ బాలాజీ, బాల్నే మాణిక్యం, అశోక్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు, మున్సిపల్ కమీషనర్ నరేష్ రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డికి ప్రశంస పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందిస్తున్న పలువురు అధికా రులను ఉద్యోగులని ప్రభుత్వం గుర్తించి వారికి ప్రశంసా పత్రా లు అందించడం జరిగింది. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఉన్న ప్రగతి మైదానంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రశంస పత్రాలు అందించి అభినందించడం జరిగింది. కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవ పత్రాలు అందుకున్న వారందరికీ ఈ సందర్భంగా పలువురు తెలిపారు.

# అందరూ చదవాలి అందరూ ఎదగాలి

## నిమ్మలగూడెం పాఠశాల రిపబ్లిక్ డే వేడుకల్లో వక్తలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అందరూ చదవాలి అందరూ ఎదగాలని పంచాయతీ సెక్రెటరీ కృష్ణకుమారి, ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లు అన్నారు. ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీ కృష్ణకుమారి, ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే మనకు నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లు అని పేర్కొన్నారు. భారతదేశంలో భారత జాతి గర్వించదగ్గ మహానుభావుడు భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అపరిమిత మేదస్సుతో భారతదేశ సమకాలీన సామాజిక పరిస్థితులను ఆకలింపు చేసుకుని ఎంతో త్యాగముతో రెండు సంవత్సరాల 11 నెలలు శ్రమించి 395 ఆర్టికల్స్ 106 సవరణలతో కూడిన ప్రపంచమే కొనియాడదగ్గ భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. ఆ రాజ్యాంగమే నేడు భారతదేశ సమగ్ర అభివృద్ధికి సమైక్యతకు శాంతి సమాధానాలకు దశ దిశ నిర్దేశాన్ని చూపిస్తూ దిక్సూచిగా నిలుస్తున్నదని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని కొంతమంది స్వార్థపరులు నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నదని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. అనంతరం తల్లిదండ్రులతోనూ విద్యార్థిని విద్యార్థులతోనూ ప్రత్యే క సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు రూపాయలు 2 విలువైన బహుమతులను స్వయంగా తన సొంత సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల అందించారు. రెండవ తరగతి చదువుతున్న శ్రీవిద్య అనే విద్యార్థిని తల్లిదండ్రులైన వెంకట లక్ష్మణరావు సుకన్య తమ సొంత సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులందరికీ పెన్సిళ్లను రబ్బర్లను ఎరేజర్లను అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కవి గాయకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆలపించిన వెలుగునీడలు చిత్రంలోని పాడవోయి భారతీయుడా ఆడి పాడవోయి విజయ గీతిక అనే గీతం అందరిని అలరించి ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమారి, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహమద్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతకుమారి, వైస్ చైర్మన్ బండి రమేష్, అంగన్వాడి టీచర్లు ప్రమీల, కవిత, ఆశా వర్కర్ సరోజ, గ్రామ పెద్దలు బండి వెంకన్న, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సౌజన్యంగా అందించిన వెంకట లక్ష్మణరావు, సుకన్య, శనగలక్ష్మయ్య తుంపుర లక్ష్మయ్య తుంపుర పద్మ, భువనేశ్వరి వెంకటేశ్వర్లు, బరగడి స్వామి, దినేష్, శంకర్ తదితరులతోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలంగా ఉంటే... మనమందరం బలంగా ఉంటాం

**60 ఏళ్ల పాలన, ఈ పదేళ్ల పాలన తీరును పరిశీలిస్తే అభివృద్ధి చేసింది ఎవరో ప్రజలే చెప్తారు**
**షాద్ నగర్ నియోజకవర్గంలో ఎన్నో విలువైన అభివృద్ధి పనులను చేశాం**
**రూ. 16 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశాం**
**దయాలసిస్ సెంటర్, వంద పడకల సర్కార్ దావకాన, రహదారుల విస్తరణ, గురుకుల గురుకుల పాఠశాలలో ఏర్పాటు, ఇంటింటికి మంచినీళ్ల వంటి కార్యక్రమాలు మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి**
**ఓ వ్యవస్థలో పనిచేస్తున్నప్పుడు సమస్యలు సహజం సంఘటితంగా పనిచేస్తే మళ్లీ పవర్ లోకి వస్తాం**
**గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని అందరిస్తాలేరు అనే విషయం మన కళ్లకు కనిపిస్తుంది**
**వచ్చే ఏ ఎన్నికలైనా గెలుపే లక్ష్యంగా పని చేయాలి**
**ఐదేళ్లపాటు మీరు మున్సిపాలిటీలో చేసిన సేవలు వెలకట్టలేనివి షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ల సన్మానస కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**



**షాద్ నగర్ జనవరి26:**పార్టీ బలంగా ఉంటేనే మనమందరం బలంగా ఉండడంతోపాటు రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయి. పార్టీని నమ్ముకున్న వారికి పదవులు కచ్చితంగా దక్కుతాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 60 ఏళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఎందరో పాలించారని, కాంగ్రెస్, టిడిపి వంటి పార్టీలు దశాబ్దాల కాలం పాటు రాష్ట్రాన్ని పాలించిన విషయం మనందరికీ తెలుసు అని, అప్పుడు ఎంత అభివృద్ధి జరిగిందో, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కూడ మనందరికీ తెలుసు అని చెప్పారు. కెసిఆర్ విద్యారంగానికి చేసిన మేలు వెల కట్టలేనిదని, మైనార్టీ గురుకురాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన గురుకులాలు, బీసీ గురుకులాలు వంటి కేంద్రాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించారని కొనియాడారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు తగిన మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేశామని, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాలకు రూ.6 కోట్లు, మహిళా గిరిజన గురుకుల కళాశాల, రోడ్ల విస్తరణ, మున్సిపాలిటీ ల అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల అభివృద్ధి, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్ళు వంటి ఎన్నో కార్యక్రమాలు మన కండ్ల ముందు కనిపిస్తున్నాయని చెప్పారు. మనం చేసిన పనులను సైతం మనం చెప్పుకోవడంలో విఫలమయ్యామని, రాజకీయాలలో చేసిన పనులను కూడా చెప్పుకోవాలి అనే విషయం తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ద్వారా తెలిసిందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందో మనందరికీ తెలుస్తుందని, ఈ కార్యక్రమంలో యువనాయకులు వై. రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల శ్రీశైలం, యాదవ చారి, చేగూరి వేణుగోపాల్, ఎమ్మె సత్యనారాయణ, రాజ్యలక్ష్మి తదితరులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట

**ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్**
**కల్వల టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులకు 20వేల రూపాయల బహుమతులు బహుకరణ సమ్మి గౌడ్ ఫౌండేషన్**



**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల తెలంగాణ ఆదర్శ పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు..ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న పాల్గొన్నారు.. చైర్మన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు అని, కల్వల గ్రామానికి, కన్న తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదవండి మన గ్రామీణ ప్రాంత బిడ్డలం.. ఈ కల్వల అనే చిరుగ్రామం ఐన ఈ పాఠశాల లో మీ నుండి ఒక జిల్లా కలెక్టర్, ఐపీస్ లాంటి ఉన్నతమైన పోలీసు అధికారులు, డాక్టర్లు,ఇంజనీర్లు అయ్యే విధంగా మీ లక్ష్యాలు పెట్టుకొని మీరు ఉన్నత స్థానంలోకి ఎదిగి ఒకరికి చేయి చాపే విధంగా ఉండకుండా మీరే ప్రజలకు ఉపయోగపడే విధంగా అత్యున్నత స్థానానికి మీరు ఎదిగి కొన్ని వేల మందికి అండగా నిలబడాలి అని అభిప్రాయపడ్డారు..నెల్సన్ మండేలా అన్నట్లు ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక్క విద్య కు మాత్రమే ఉందని మీరంతా బాబా సాహెబ్ అంబేద్కర్,నెల్సన్ మండేలా వారసులు కావాలని కోరారు..మీరు బాగా చదువుతారు అని లిఈరోజు గెలుపొందిన విద్యార్థులకు నా సొంత ఖర్చులతో 20,000 రూపాయల తో షీల్డు తయారుచేసి మీకు బహుమతిగా అందచేయుచున్నాను ఎంతమంది విద్యార్థులు తెచ్చుకుంటే అంతమంది కి వా ఒక్కొక్కరికి రూ,,10,116 చొప్పున తిరిగి బహుమతిగా అందచేస్తానని సభాముఖంగా తెలియజేసారు..కాబట్టి ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష పిచ్చయ్య గండి శీను ఎల్లగౌడ్ అశోక్ పెద్దగోని రవి, ఆటో యూనియన్ వారు,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు..

## బుద్వేల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్:**76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు కోరని ప్రసాద్ జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి కమిటీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు సర్కిల్ మున్సిపల్ శానిటేషన్ కార్మికులు హాజరయ్యారు.

# హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్ని ప్రమాదం



**హైదరాబాద్ :**తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌లోపల ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారత్ మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారత మాతకు మహా హారతి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు పటాకులు కాల్చడంతో హుస్సేన్ సాగర్‌లోని రెండు బోట్లకు నిప్పంటుకుంది. ఒక్కసారిగా ఒక్కసారిగా వ్యాపించిన మంటలతో బోట్లు కాలి బూడిదవుతున్నాయి. దీంతో పడవల్లో ఉన్న పలువురికి గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగినప్పుడు బోట్లలో ఉన్న 15 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

## వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మండల ఎంఈఓ చేతులమీదుగా అవార్డుల ప్రధానం





**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా :డిసెంబర్ 26, :** బెజ్జూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం రోజున సమాచార హక్కు రక్షణ చట్టం (2005) సొసైటీ తరఫున నిర్వహించిన" దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర " అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారిని సునీత చేతుల మీదుగా అవార్డులు అందించడం జరిగింది.ఇంత చక్కటి వ్యాసరచన పోటీని నిర్వహించిన సమాచార హక్కు రక్షణ చట్టం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో మంచి మేధస్సును పెంపొందించేలా చేయాలని అన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం మీడియా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు చట్టాల పైన అవగాహన కల్పించే విధంగావిద్యార్థులకు,ప్రజలకు అనేక విషయాలను తెలియజేస్తామని అన్నారు. వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన తరుణ్, రెండవ బహుమతి అక్షయ, మూడవ బహుమతి ప్రవళిక, శ్రీకాంత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు, సమాచార హక్కు రక్షణ చట్టం మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. 26.** :పరకాల పట్టణ కేంద్రంలోని అమరదామం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు దోమ్మటి సాంబయ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ..1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగమని అన్నారు. ఏ దేశం వెళ్లిన భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే దాని కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం, ప్రజాపాలన రెండు కోరుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి.బట్టి విక్రమార్క. నాయకత్వంలో ప్రజాపాలన చూస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ పాలకులు కుటుంబ పాలన చేశారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలు కూడా బాధ్యత ఉంటుందని, ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలని, కానీ ఈ రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపిన బీజేపీ నాయకులు



**వర్ధన్నపేట ప్రతినిధి జనవరి 26** : వర్ధన్నపేట పట్టణం కేంద్రం లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో 76వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు కొండేటి అనిత,పట్టణ అధ్యక్షులు పెద్దురి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మైస రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి రాజేశ్వర్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం,జిల్లా నాయకులు ఐత రవికుమార్. సీనియర్ నాయకులు బొంపల్లి దేవేందర్ రావు, సీనియర్ నాయకులు తేజా నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకాంటి గిరి ప్రసాద్,పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్,మల్లెపాక అనిల్, అంగోత్దేవేందర్, కొండేటి మధు,జూలూరి శ్యామ్ గౌడ్,మునిగాల రాములు, కొండేటి మాధవ్, తుళ్ళ రవి, ఆళ్లకుంట శ్రీనివాస్, అకోజు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కౌటాల మండల కేంద్రంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కౌటాల: జనవరి 26, :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలలు, స్థానిక పోలీస్ స్టేషన్, ఇతర పార్టీ కార్యాలయాల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా భారత జనతా పార్టీ నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు,కౌటాల మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, ఎంపీడీఓ, తహసిల్దార్ తమ కార్యాలయాలలో పాల్గొని ఈజాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఇతర పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని అలపించారు.ఈ సందర్భంగా ఎంపీపీ విశ్వనాథ్ మాట్లాడుతూ 1950 జనవరి 26న, దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగం అని అన్నారు.ఏ దేశం వెళ్లిన భారతీయులమని గౌరవంగా చెప్పుకుంటున్నా మంటే దాని కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. మండల తహసిల్దార్ జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ పాఠశాల పిల్లలకు బహుమతులను అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ నాలుగు గ్యారెంటీ పథకాలు ప్రారంభం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా:డిసెంబర్ 26,** : బెజ్జూర్ మండల కేంద్రంలోని సుస్మీర్ గ్రామంలో ప్రభుత్వం నాలుగు గ్యారంటీ పథకాలను ప్రత్యేక అధికారి నదీమ్ ఆదివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భూమేశ్వర్, మండల అభివృద్ధి అధికారి గౌరీశంకర్, ఎస్సై కొట్టే ప్రవీణ్, ఏపీవోలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మారుతి ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక



**ఓదెల : జనవరి 26** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో మారుతి ఆటో యూనియన్ 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకొని, అనంతరం కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా రంగు ఆనంద్ గౌడ్,ఉ పాధ్యక్షునిగా జీడి శివరాజ్,ప్రధాన కార్యదర్శిగా ఎండీ మోయిన్,క్యాషియర్ గా అనం సతీష్,కార్యదర్శులుగా యాకూబ్ పాషా, యూసఫ్, ఎన్నుకోవడం జరిగింది. మా మీద నమ్మకం తో మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఆటో డ్రైవర్ కి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## సైదాబాద్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సైదాబాద్ :జనవరి 26,** భాతరదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సైదాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి జాతీయ జెండాను ఎగరవేసి.. గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంట కృష్ణ, కావేటి రవి, టి.రామారావు, సంతోష్, మురళీధర్, శివ, శ్రవణ్ కుమార్, కపిల్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి: ఆదిత్య పరాశ్రీ గురువు

**ప్రభుత్వ పాఠశాలకు రూ.61వేల విలువైన మైకు, బ్యాండ్‌ను అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్**



**నారాయణపేట: జనవరి 26,** దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం, త్రిశక్తి పీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరాశ్రీ గురువు పిలుపునిచ్చారు. భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పెద్దజట్రం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన వేడుకలకు గురూజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.61 వేల విలువైన మైకు, బ్యాండులను ఫౌండేషన్ సభ్యులు పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మహనీయులు చూపిన మార్గంలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన గురూజీని, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులను పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నర్సింహులు, శివరాజ్, కృష్ణ, ఎం.సంతోష్, నర్సింహనాయుడు, వెంకటరావు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిల్, బాలప్ప, గోపాల్, వెంకటరెడ్డి, గ్రామస్థులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైనుమెన్ గా రతన్ సింగ్

### కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న రతన్ సింగ్



**పెద్దవూర: జనవరి 26,** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో విద్యుత్ లైన్ మెన్ గా పని చేస్తున్న జటావత్ రతన్ సింగ్ కు ఉత్తమ లైన్ మెన్ గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ లైన్ మెన్ అవార్డును రతన్ సింగ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఉత్తమ లైన్ మెన్ గా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన విద్యుత్ ఉన్నతాధికారులకు, అధికారులకు, సిబ్బందికి రతన్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వాయిల సింగారం గ్రామంలో ఘనంగా 76 వ రిపబ్లిక్ డే వేడుకలు



**అనంతగిరి:జనవరి 26** : మండలంపరిధిలోని వాయిల సింగారం గ్రామంలో 76వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా గ్రామపంచాయతీ దగ్గర, కోట గురుజుపై జాతీయ జెండాను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అనీల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ ఎగురవేయడం జరిగింది. ఈసంధర్భం గా ఆయన మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడలలో నేటి యువత నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి అక్షయ్ తేజ, గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు,వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, బొర్ర నవీన్, గురవయ్య, శీలం చిన సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు కంటు వేణు, బుడిగె శ్రీకాంత్, చాగంటి గోపి జకరయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై కి ప్రశంసపత్రం అందజేత



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 26,** బెజ్జూర్ మండలం ఎస్సై కొట్టే ప్రవీణ్ కు 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలల్లోనే సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, యువతకు వాలీబాల్ కిట్లు, మారుమూల ప్రాంతాలైన ఆదివాసి, గిరిజన గ్రామాలలో వివిధ అవగాహన సదస్సులు నిర్వహించి, మద్యపాన నిషేధం పై అవగాహన కల్పించి, ప్రజలకు అతి చేరువై, మన్నలను పొందారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మరియు అధికారులు ఉన్నారు.

## పొత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర వేడుకలు




**ఓదెల : జనవరి 26 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ ం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు.ఇందులో విజేతలకు జీలకుంట గ్రామానికి చెందిన రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు బహుమతుల ప్రధానం చేశారు . వారి తనయుడు ప్రజ్ఞ జ్ఞాపకార్థం విద్యార్థులకి బహుమతులు అందించారు . ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మంగ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆటల పోటీలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, పాజిటివ్ ఎనర్జీ తీసుకు వస్తాయని, సాటి వారితో ఎలా మెలగా లో, పరిస్థితులని ఎదురించి ఎలా గెలవాలో నేర్పుతాయని,తరగతి గతులు విజ్ఞానాన్ని అందిస్తే, ఆట స్థలాలు శారీరక దృఢత్వాన్ని , మానసిక ఉల్లాసాన్ని,పోరాటతత్వాన్ని నేర్పుతాయని తెలిపారు.అంతేకాక ప్రభుత్వ పాఠశాల్లో చదివిన పిల్లలు కూడా మంచి స్థాయికి చేరుకోవాలని, ఉపాధ్యాయులు ఆ దిశగా వారిని తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయుల చేతుల్లో విద్యార్థుల భవిత ఉంటుందని,వారిని సరైన పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబాయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వారికీ విద్యార్థుల తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చెర్మెన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు లడ్డు, గడ్డం ఓదెలు, అంబాల కొమరయ్య, గూడెం మాజీ సర్పంచ్ ఎల్లా స్వామి, బీజేపీ నాయకులు రమేష్, పృధ్వి రాజ్, చర్లపల్లి రాజు, విద్య కమిటీ చేర్మన్ మాచర్ల మౌనిక, రవీందర్ గౌడ్, రెడ్డి రజనీకాంత్, ఆళ్ల తిరుపతి రెడ్డి, రెడ్డి ప్రభాకర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జాతి జెండా ఆవిష్కరించిన నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు : జనవరి 26, :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడా లన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులో వచ్చిన సంద ర్భంగా మనం ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఈ రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కుల ద్వారా మన స్వేచ్ఛ జీవితాన్ని గడపవచ్చు అని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి,కామల్ల రాములు,కేసని వెంకట్ రెడ్డి,వ డిత్య నాగరాజు నాయక్, పి ఎస్ సిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న,సిరాజ్, మర్ల రమేష్, నాగేశ్వరరావు,రామారావు, సల్వాది నగేష్,ఆవుల కృష్ణ, కుందారపు యాదగిరి,మేడి లింగ య్య,మరపాక చిరంజీవి,బొల్లం నర్సింహా,చంటి, చింత రెడ్డి రవీందర్ రెడ్డి,పేరిక గిరి,బొ మ్ము ఆంజనేయులు,శ్రీనివాస చారి, కాశీం, వాకిటి చంద్రయ్య, నాయకులు, తదితరులు, పాల్గొ న్నారు.

## ఏపి రాజ్ భవన్ లో "ఏట్ హెూం కార్యక్రమం హాజరైన సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు



**విజయవాడ : జనవరి 26,** :గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజ్భవన్ లో 'ఎట్ హెూం' కార్యక్రమం జరిగింది.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు విచ్చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు.

## అనంతగిరిలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనంతగిరి:జనవరి 26, :** అనంతగిరి మండలం పరిధిలోని వాయిల సింగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు 76వ గణతంత్ర ఉత్సవాలు స్కూలు హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందేమాతరం, జనగణమన జాతీయ గీతాలను ఆలపించి సభా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పుర ప్రముఖులు శ్రీ వంగవీటి శ్రీనివాస్ రావు, పగిడి రామారావు,స్కూలుకి రెండు కుట్టు మిషన్లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు,వెంపటి వెంకటేశ్వరరావు ,గూడపూరి పున్నయ్య మాజీ ఉప సర్పంచ్ బుర్ర వెంకన్న ,గద్దె రామారావు, శీలం సైదులు ,ఎం వెంకటయ్య గుండ్లపల్లి వెంకన్న మరియు పాఠశాల అధ్యాపకులు మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శేఖర్ అసంపూర్తిగా ఉన్న స్కూలు బిల్డింగ్ విషయం గురించి గ్రామ పెద్దలకి వివరించగా, వెంపటి వెంకటేశ్వరరావు, చుండూరు వెంకటేశ్వరరావు , వంగవీటి శ్రీనివాస్ రావు లు తప్పనిసరిగా బిల్డింగు నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేయగలమని సభాముఖంగా వాగ్దానం చేసినారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేసిన కాంగ్రెస్ నాయకులు



**గుర్రంపోడు : జనవరి 26: :** గుర్రంపోడు మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులను ప్రతీ పౌరునికి దక్కేలా రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలు కావాలి. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు పాలకులు మరింత కృషి చేయాలన్నారు. భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని వారు అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట: 26 జనవరి :**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాలు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగరవేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడితే 1950 జనవరి 26న ఆమోదించబడిన రాజ్యాంగం ప్రకారం పరిపాలన వ్యవస్థ ప్రారంభమైన నేపథ్యంలో జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు



**జుక్కల్:జనవరి 26,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో జుక్కల్,బిచ్కుంద,మద్నూర్ మండలాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న "రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు " సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.బిచ్కుంద మండలం గుండె కల్లూరు,జుక్కల్ మండల లోని బంగారుపల్లి,మద్నూర్ మండల లోని రాచుర్ గ్రామంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందజేచేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ :- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని..రేపటి నుండి రైతుల ఖాతాలో ఈ నగదు జమ అవుతుందని చెప్పారు.భూమి లేని రైతు కూలీలను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.కానీ ప్రజా ప్రభుత్వం వారిని గుర్తించి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో ఏడాదికి 12 వేల రూపాయలు సాయం అందిస్తుందని తెలిపారు.అదేవిధంగా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందులో ఎటువంటి పైరవీలకు, అవినీతి జరగడానికి తావు లేదని తేల్చి చెప్పారు.మొదటి విడుతగా జుక్కల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో 3500 ఇండ్లు అధనంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించుకోవడం జరిగిందని అన్నారు.గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40 లక్షల పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ జాబితాలో పేరు లేని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని.. ఎప్పుడైనా ధరఖాస్తు చేసుకోవచ్చని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు కోర్టు లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 26** 76 వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జడ్జి బి.కనక లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాలూరు కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తాడ్డి తిరుపతిరావు , ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అంతా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జడ్జి కనక లక్ష్మీ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు రాజ్యాంగ విలువలు గూర్చి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, తిరుపతి రావు వివరించారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి: 26 జనవరి**
వరంగల్ జిల్లా,నల్లబెల్లి మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నర్సంపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు చిట్టిపెల్లి విజేందర్ సొసైటీ సభ్యులతో కలిసి జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ: 15 ఆగస్టు 1947లో స్వాతంత్రం వస్తే మన దేశ పరిపాలన మన చేతిలో ఉండాలన్న ఆలోచనతో సుమారు 2సంవత్సరాల 11నెలల 18రోజుల పాటు శ్రమించి రాజ్యాంగాన్ని రాసి 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో ఆమోదం పొంది 1950 జనవరి 26న రాజ్యాంగపరంగా పరిపాలన మొదలైన సందర్భంగా నేడు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ అవినీతి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములై నిరంతరం కృషి చేస్తామని, ప్రతి పౌరుడికి స్వచ్ఛందంగా సమాచారాన్ని పొందే హక్కు ఉందని,
హక్కులను తెలుసుకొని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నర్సంపేట ఉపాధ్యక్షులు రొట్టె సురేష్, యూత్ అధ్యక్షులు అట్ట సతీష్, జనరల్ సెక్రటరీ వల్ల రమేష్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కొమ్మ రాజు, అధ్యక్షులు కడియాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న అక్కల్ చెడ గ్రామానికి చెందిన భూక్య ఉమా



**-అవార్డు అందించిన మంత్రి సీతక్క**

**చెన్నారావుపేట: 26 జనవరి :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,అక్కల్ చెడ రామ్ సింగ్ తండకు చెందిన భుక్య ఉమా 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యురా లుగా అవార్డు ఆదివారం అందుకున్నారు.ములుగు సాంఘిక సంక్షేమ పాఠశాల లో పి.జి.టి హింది ఉపాధ్యాయురాలుగా అత్యున్నతమైన సేవలకుగాను మంత్రి సీతక్క చేతుల మీద ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు.ఉమా పిజిటి హిందీ చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం రాంసింగ్ తండాకు చెందిన భూక్య భద్రును వివాహ అనంతరం 2002 సంవత్సరం నుండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పిజీటీ హిందీగా నియమితులైనారు 2018 సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్నారు మళ్లీ 2021లో పిజిటిగా ప్రమోషన్ పొంది 2025 ములుగు గురుకుల పాఠశాల నందు పనిచేస్తుండగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మరోసారి అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్నా ఉమాను ఆటు ములుగు జిల్లా వాసులు ఇటు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రజలు, బంధు మిత్రులు అభినందించారు.

## గగనతలంలో ఇస్రో గేమ్ ఛేంజర్‌గా ఇస్రో : షార్ డైరెక్టర్ రాజరాజన్



**ఇస్రో :**భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో గగనతలంలో మరోసారి గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని షార్ డైరెక్టర్ ఏ రాజరాజన్ పేర్కొన్నారు. శ్రీహరికోటలోని భాస్కర్ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచం మొత్తాన్ని భారత్ వైపు చూసేలా ఇస్రో చేసిందన్నారు. డిసెంబర్ 30న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్ విజయవంతంగా రెండు ఉపగ్రహాలను ప్రవేశపెట్టి.. స్పేస్‌లోనే విజయవంతంగా డాకింగ్ ప్రక్రియను విజయవంతం చేసింది. కాస్త ఆలస్యమైనా.. ఇస్రో శాస్త్రవేత్తలు దిగ్విజయంగా డాకింగ్ ప్రక్రియను నిర్వహించారన్నారు. ఇస్రో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగిందని తెలిపారు.శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు రూ.3,984.86 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. దాంతో భవిష్యత్‌లో భారీ ఉపగ్రహాలను ఇస్రో రాకెట్ల ద్వారా ఉపయోగించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే షార్‌లో రెండు లాంచ్ ప్యాడ్లు ఉన్నాయని గుర్తు చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మూడో ప్రయోగ వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట, శ్రీహరికోటతో పాటు నెల్లూరు, తిరుపతి జిల్లాల వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జనవరి 29న ఇస్రో వందో ప్రయోగం చేపట్టబోతుందన్నారు. అంతకు ముందు ఆయన శ్రీహరికోట స్పేస్ సెంటర్ పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## గూగుల్ క్రోమ్ యూజర్లకు వార్నింగ్ ఇచ్చిన కేంద్రం..!



గూగుల్ క్రోమ్ సెర్చ్ ఇంజిన్ వాడుతున్న విండోస్, మాక్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. గూగుల్ క్రోమ్‌లో రెండు తీవ్రస్థాయిలో లోపాలు ఉన్నాయని.. అవి హ్యాకర్స్‌కు అవకాశంగా మారే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. పీసీలు, ల్యాప్‌టాప్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ యూజర్స్‌తో పాటు మాక్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. స్మార్ట్ ఫోన్స్ యూజర్స్‌కు దాంతో పెద్దగా నష్టం ఉండకపోవచ్చని చెప్పింది.గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆ యా కంప్యూటర్స్ హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని.. దాంతో సమాచారాన్ని తస్కరిం చే అవకాశాలుంటాయని సెర్ట్ తెలిపింది. హ్యాకర్స్ నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా.. గూగుల్ క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది.
క్రోమ్ సెక్యూరిటీ ప్యాచ్‌లు వస్తే.. వెంటనే అప్‌డేట్ చేయాలని చెప్పింది. ముఖ్యంగా.. ముందు వెర్షన్ గూగుల్ క్రోమ్‌ని వాడు తున్నట్లయితే తప్పనిసరిగా అప్‌డేట్ చేయాల్సిందేనని సెర్ట్ చెప్పింది. ఓపెన్ సోర్స్ ఆపరేటింగ్ సిస్టమ్ లినక్స్ యూజర్లు వెర్షన్‌కు ముందు క్రోమ్ వాడుతున్నట్లయితే.. లేటెస్ట్ వెర్షన్‌కు మారాలని పేర్కొంది.

## గణతంత్ర దినోత్సవానికి వెళ్తుండగా వ్యాన్ బోల్తా.. ఒక విద్యార్థి మృతి, 23 మందికి గాయాలు




**భువనేశ్వర్:** గణతంత్ర దినోత్సవ కార్యక్ర మానికి వెళ్తున్న విద్యార్థుల వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒక స్టూడెంట్ మరణించగా డ్రైవర్‌తో సహా 23 మంది గాయపడ్డారు. ఒడిశాలోని సుబర్ణపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అథాగ ఢ్‌లోని నార్త్ బంకి మాలా బీహార్‌పూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సారందా మైదానానికి వ్యానులో బయలుదేరారు. ఆ వాహనం ముందు టైర్ వదులుగా ఉండటంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆ వ్యాను బోల్తాపడింది.కాగా, ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి అక్కడికక్కడే మరణించాడు. డ్రైవర్, ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా, మిగతా విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని కటక్‌లోని ఎస్‌సీబీ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# టీమిండియాకు కొత్త కోహ్లీ.. ఇక మనల్ని ఎవడ్రా ఆపేది

విరాట్ కోహ్లీ వారసుడు వచ్చేశాడు. టీమిండియాకు మరో కోహ్లీ దొరికాడు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు బాగా వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ తర్వాత నెక్స్ట్ కోహ్లీ అతడే అని చాలా మంది అభిమానులు ముక్తకంఠంతో అంటున్నారు. అచ్చం విరాట్ లాంటి బ్యాటింగ్ స్టైల్, మ్యాచ్ కంప్లీట్ అయ్యే వరకు క్రీజు నుంచి కదలకపోవడం, ప్రత్యర్థులు భీకర బౌలింగ్‌తో భయపెడుతున్నా పట్టుదలతో బ్యాటింగ్ చేయడం, సహచరుల సపోర్ట్‌తో మ్యాచ్ ఫినిష్ చేయడం, సింగిల్స్-డబుల్స్‌తో స్కోరు బోర్డును నడిపిస్తూనే కుదిరినప్పుడు అటాకింగ్‌కు దిగి అపోజిషన్‌ను వణికించడం అంతా కోహ్లీని గుర్తుచేస్తున్నాయి. మరి.. ఆడియెన్స్ మెచ్చుకుంటున్న ఆ నెక్స్ట్ విరాట్? ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..స్తంభంలా పాతుకుపోయాడు!తిలక్ వర్మ తదుపరి కోహ్లీ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ మెచ్చుకుంటున్నారు. చాలా మంది ఫ్యాన్స్‌ది కూడా ఇదే మాట. దీనికి కారణం ఇంగ్లండ్‌పై అతడు



ఆడిన మార్వలెస్ ఇన్నింగ్స్ అని చెప్పాలి. చెపాక్ టీ20 మ్యాచ్‌లో 55 బంతుల్లో 72 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మూడో ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హైదరాబాదీ బ్యాటర్.. ఆఖరి పరుగు వరకు అక్కడే పాతుకుపోయాడు. మ్యాచ్‌ను ముగించి గానీ అక్కడి నుంచి కదల్లేదు. అటాకింగ్ బ్యాటర్ అయిన తిలక్.. నిన్న మాత్రం మెచ్యూర్డ్ ఇన్నింగ్స్ ఆడాడు. 4 బౌండరీలు బాదిన అతడు.. 5 భారీ సిక్సులతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకపడ్డాడు. అచ్చం కోహ్లీలాగే..ఓపెనర్లు ఇద్దరూ 20 పరుగుల్లోపే ఔటైనా, కెప్టెన్ సూర్య, హార్దిక్ సహా కీలక బ్యాటర్లు అంతా పెవిలియన్‌కు చేరుకున్నా తిలక్ మాత్రం భయపడకుండా బ్యాటింగ్ చేశాడు. టీమ్‌ను తాను గెలుపు తీరాలకు చేరుస్తానని నమ్మి అదే చేసి చూపించాడు. తన బలాన్ని నమ్ముకుంటూనే.. ఇతర బ్యాటర్ల నుంచి ఎంత సాయం అవసరమో అంతా రాబట్టాడు. యాంకర్ ఇన్నింగ్స్ ఆడుతూ ఒక ఎండ్‌ను కాపాడాడు. మరో ఎండ్‌లో ఉన్న బ్యాటర్లను ఎలా ఆడాలో చెప్పి ఫలితం రాబట్టాడు. అతడి మెచ్యూరిటీ, టెక్నిక్, స్కిల్ లెవల్, గేమ్ అవేర్‌నెస్, ఆలోచనా తీరు.. ఇవన్నీ చూసిన ఎక్స్‌పర్ట్స్ నెక్స్ట్ కోహ్లీ అని మెచ్చుకుంటున్నారు. అయితే విరాట్‌లా ఎదగాలంటే నిలకడగా ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆడాలని సూచిస్తున్నారు.

# రోహిత్-కోహ్లీ వల్లే కాలేదు.. తిలక్ వర్మ సాధించి చూపించాడు

భారత జట్టు మరో అద్వితీయ విజయాన్ని అందుకుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది టీమిండియా. ప్రత్యర్థి విసిరిన 166 పరుగుల లక్ష్యాన్ని మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. హైదరాబాదీ తిలక్ వర్మ (55 బంతుల్లో 72 నాటౌట్) స్టన్నింగ్ నాక్‌తో మెన్ ఇన్ బ్లూను విజయతీరాలకు చేర్చాడు. పోయిందనుకున్న మ్యాచ్‌లో పట్టుదలతో ఆఖరి వరకు ఆడి టీమ్‌కు విజయాన్ని అందించాడు. ఇదే క్రమంలో ఓ అరుదైన ఘనత అందుకున్నాడు. అది ఏంటనేది ఇప్పుడు చూద్దాం..కొత్త చరిత్ర!విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చేయలేనిది తిలక్ వర్మ సాధించాడు. టీ20 క్రికెట్‌లో ఈ ఇద్దరు స్టార్లు అందుకోని ఓ ఘనతను తెలుగు కుర్రాడు అందుకున్నాడు. టీ20 క్రికెట్‌లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు తిలక్. గతేడాది



సౌతాఫ్రికాతో జరిగిన టీ20లో 20 పరుగులు చేసిన ఈ లెఫ్టార్మ్ బ్యాటర్.. ఆ తర్వాత వరుసగా 4 ఇన్నింగ్స్‌ల్లో నాటౌట్‌గా ఉన్నాడు. ఈ మ్యాచుల్లో 107 నాటౌట్, 120 నాటౌట్, 19 నాటౌట్, 72 నాటౌట్‌గా అతడి స్కోర్లు ఉన్నాయి. మొత్తంగా గత డిస్మిసల్‌కు ఇప్పటికి అతడి బ్యాట్ నుంచి 318 పరుగులు వచ్చాయి. తద్వారా పొట్టి ఫార్మాట్‌లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అతడు చరిత్ర సృష్టించాడు.టాప్-5లో ఎవరెవరు?టీ20ల్లో రెండు డిస్మిసల్స్ మధ్య అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో మార్క్ చాప్‌మన్ (271 పరుగులు), ఆరోన్ ఫించ్ (240), శ్రేయస్ అయ్యర్ (240), డేవిడ్ వార్నర్ (239) టాప్-5లో ఉన్నారు. అందరికంటే పైన ఉన్నాడు తిలక్. కోహ్లీ, రోహిత్‌లు పొట్టి ఫార్మాట్‌లో ఎన్నో రేర్ ఫీట్స్ నమోదు చేశారు. పరుగుల వరద పారించారు. కానీ ఇలా ఒక డిస్మిసల్‌కు ఇంకో డిస్మిసల్‌కు మధ్య అత్యధిక పరుగులు మాత్రం బాదలేదు. దీంతో రేర్ ఫీట్ సాధించిన తిలక్‌ను అంతా ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. అతడు ఇలాగే ఆడుతూ టీమిండియాకు రియల్ మ్యాచ్ సూచిస్తున్నారు.

# అందరూ తిలక్‌ను పొగుడుతున్నారు.. కానీ గేమ్ చేంజర్‌ను మర్చిపోతున్నారు

టీ20 క్రికెట్‌లో భారత్ జోరు మామూలుగా లేదు. గతేడాది జరిగిన పొట్టి ప్రపంచ కప్-2024 దగ్గర నుంచి ఇప్పటివరకు ఆ ఫార్మాట్‌లో అప్రతిహతంగా దూసుకెళ్తోంది టీమిండియా. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కుర్రాళ్లతో నిండిన సూర్య సేన అద్భుత విజయాలు అందుకుంటూ అదరగొడుతోంది. నిన్న చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన రెండో టీ20లో మన జట్టు 2 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. చివరి వరకు ఉత్కంఠగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాదీ తిలక్ వర్మ స్టన్నింగ్ ఇన్నింగ్స్‌తో టీమ్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. అయితే గేమ్ చేంజర్ మాత్రం మరో ప్లేయర్ ఉన్నాడు. అతడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..
మర్చిపోతే ఎలా?టార్గెట్ 166. స్కోరు బోర్డు మీదకు 20 పరుగులు కూడా చేరకముందే ఓపెనర్లు అభిషేక్ శర్మ (5), సంజూ శాంసన్ (12) పెవిలియన్ బాట పట్టారు. కాపాడతాడని అనుకున్న కెప్టెన్ సూర్యకుమార్ కూడా 12 పరుగులు చేసి క్రీజును వీడాడు. ధృవ్ జురెల్ (4), హార్దిక్ పాండ్యా (7) కూడా ఫెయిలయ్యారు. అయితే మొండిగా



క్రీజులో పాతుకుపోయిన తిలక్ (55 బంతుల్లో 72 నాటౌట్) మ్యాచ్ ఫినిష్ చేసే వరకు వదల్లేదు. వాషింగ్టన్ సుందర్ (19 బంతుల్లో 26)తో పాటు ఆఖర్లో రవి బిష్ణోయ్ (9 నాటౌట్) సాయంతో జట్టుకు విక్టరీ అందించాడు. క్లిష్ట పరిస్థితులు, తీవ్ర ఒత్తిడి మధ్య తిలక్ ఆడిన తీరు, ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లిన విధానం, కంపోజర్ అంతా నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. అందుకే అంతా అతడిపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. అయితే మరో హీరో బిష్ణోయ్‌ను అందరూ మర్చిపోతున్నారు.ఒంటరి పోరాటం!చెపాక్ టీ20లో తిలక్ ఒక ఎండ్‌లో పాతుకుపోయాడు. కానీ మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం అందలేదు. సుందర్, అక్షర్ పటేల్ కీలక సమయంలో ఔట్ అవడంతో భారత్ కష్టాల్లో పడింది. విజయానికి ఆఖరి 18 బంతుల్లో మరో 20 పరుగులు కావాలి. చేతిలో 2 వికెట్లు మాత్రమే ఉన్నాయి. ఈ తరుణంలో క్రీజులోకి వచ్చిన స్పిన్నర్ బిష్ణోయ్ ధైర్యంగా బ్యాటింగ్ చేశాడు. అప్పటికే 3 వికెట్లు తీసిన కార్స్ బౌలింగ్‌లో లెగ్ సైడ్ బ్యూటిఫుల్ ఫ్లిక్ షాట్‌తో 4 పరుగులు రాబట్టాడు. అలాగే లివింగ్‌స్టన్ బౌలింగ్‌లో మరో బౌండరీ బాదాడు.టర్నింగ్ పాయింట్!బిష్ణోయ్ చేసిన 9 పరుగులతో తిలక్ మీద ప్రెజర్ తగ్గింది. దీంతో అతడు మిగిలిన పనిని ఆడుతూ పాడుతూ పూర్తి చేశాడు. బిష్ణోయ్ వికెట్ పడి ఉంటే గెలుపు కష్టమయ్యేది. అతడు ఔట్ అవ్వకపోవడమే గాక కీలకమైన పరుగులు చేశాడు. ఫోర్లు బాది ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. తిలక్ ఇన్నింగ్స్‌ను తక్కువ చేయడానికి లేదు. అతడ్ని ఎంత పొగిడినా తక్కువే. అదే టైమ్‌లో మ్యాచ్‌ను మలుపు తిప్పిన బిష్ణోయ్‌ను కూడా మెచ్చుకోవాల్సిందే.

# హైదరాబాదీని క్లీన్ బౌల్డ్ చేసిన బాలీవుడ్ సింగర్..!

**జనై భోస్లేతో ప్రేమలో సిరాజ్..?**

హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ ప్రేమలో పడ్డట్లు తెలుస్తున్నది. ప్రముఖ సింగర్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో ఈ వార్త తెగ వైరల్ అవుతున్నది. తాజాగా సింగర్ బర్త్ డే వేడుకల్లో సిరాజ్ పాల్గొన్నాడు. ఇద్దరు చాలా సన్నిహితంగా కనిపించడంతో వార్తలను మరింత బలం చేకూరినట్లయ్యింది. ఇక సింగర్ ఎవరో కాదు ఆశా భోస్లే మనుమరాలు జనై భోస్లే. జనై సైతం బాలీవుడ్‌లో సింగర్‌గా రాణిస్తున్నది. ఇటీవల జనై 23వ బర్త్‌డే వేడుకలను జరుపుకున్నది. బర్త్‌డే పార్టీ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. వేడుకల్లో



సిరాజ్, జనై ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ సన్నిహితంగా ఉండడంతో ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతున్నది.ఇన్‌స్టాలోనూ ఒకరినొకరు ఫాలో అవుతుండడం విశేషం. అదే సమయంలో జైన భోస్లే ఇన్‌స్టాలో ఐపీఎల్‌లో కేవలం గుజరాత్ టైటాన్స్ జట్టును మాత్రమే ఫాలో అవుతుండడం గమనార్హం. ఐపీఎల్ 2025 సీజన్‌లో మహ్మద్ సిరాజ్ గుజరాత్ తరఫున బరిలోకి దిగనున్నాడు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ ఈ హైదరాబాదీ బౌలర్‌ను రూ.12.25కోట్లకు కొనుగోలు చేసింది. సిరాజ్‌ను గుజరాత్ కొనుగోలు చేసినప్పటి నుంచి.. ఆ జట్టు ఫాలో అవుతూ వస్తున్నది.

# వచ్చే వారం రానున్న ఐపీఓలు.. లిస్టింగ్ కంపెనీలివే..

స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వారం వచ్చేసింది. ఈసారి జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే వారంలో 2 కొత్త 6 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. ఆ కంపెనీల వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఈసారి తక్కువ కార్యకలాపాలు ఉండనున్నాయి. ఎందుకంటే పెట్టుబడిదారులకు కేవలం రెండు కొత్త ఐపీఓలు మాత్రమే ఈసారి అందుబాటులో ఉంటాయి. కొత్తగా ప్రారంభమయ్యే ఐపీఓలలో ఒకటి మెయిన్‌బోర్డ్ విభాగంలో డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ కంపెనీకి సంబంధించినది. దీంతోపాటు 6 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. అయితే ఈ వారం ప్రారంభమయ్యే ఐపీఓలు, లిస్టింగ్ కంపెనీల వివరాలను ఇక్కడ తెలుసుకుందాం.జనవరి 27 నుంచి ప్రారంభమయ్యే వారంలో కొత్త ఐపీఓలు1. మల్పానీ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ ఐపీఓ (మల్పానీ పైప్స్)ఈ ఐపీఓ జనవరి 29న ప్రారంభమవుతుంది. జనవరి 31న ముగుస్తుంది. ఇది విభాగానికి చెందిన ఒక ఇష్యూ కాగా, రూ.25.92 కోట్ల మేర మొత్తం ఫండ్ రైజింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపీఓలో ఒక్కో షేరుకు రూ.85-90 మధ్య ధరను



నిర్ణయించారు. మొత్తం 1600 షేర్లను ఒక లాట్‌గా నిర్ణయించారు. ఈ షేర్లు ఫిబ్రవరి 5న లిస్టింగ్ కానున్నాయి.2. డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ ఐపీఓఇది మరొక కీలక జనవరి 29న ప్రారంభమై, జనవరి 31న ముగుస్తుంది. ఇది మెయిన్‌బోర్డ్ మార్కెట్‌కు చెందినది. డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ సుమారు రూ. 3,027.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ షేర్ల ధర బ్యాండ్‌ను ఒక్కో షేరుకు రూ.382-402గా నిర్ణయించారు. ఈ షేర్లు ఫిబ్రవరి 5నమరియులిస్ట్ కావచ్చు. హెల్త్‌కేర్ రంగంలో పెట్టుబడులు పెంచాలనుకునే వాళ్ళకు ఇది మంచి అవకాశంగా ఉంటుందని ఆశిస్తున్నారు.ఇప్పటికే మొదలైన ఐపీఓలు ఎనర్జీ ఐపీఓ ఈ ఐపీఓ రూ.72.30 కోట్ల మేర ఇష్యూ అవుతుంది. జనవరి 23న ప్రారంభమైన ఈ ఐపీఓ, జనవరి 27న ముగుస్తుంది. ఈ ఇష్యూ జనవరి 30న లిస్టింగ్ అవుతుంది. షేర్ల ధర బ్యాండ్ రూ.235-250 మధ్య ఉంటుంది. పెట్టుబడిదారులు ఒక్కో లాట్‌లో 600 షేర్లను బిడ్ చేయవచ్చు.2. హెచ్.ఎం. ఎలక్ట్రో మెక్ ఐపీఓఈ ఐపీఓ రూ.27.74 కోట్లతో జనవరి 24న ప్రారంభమై, జనవరి 28న ముగుస్తుంది. ఈ షేర్ల ధర బ్యాండ్ రూ.71-75 మధ్య ఉంటుంది.
లాట్ సైజు 1600 షేర్లుగా నిర్ణయించబడింది. జనవరి 31న ఈ షేర్లు లో లిస్ట్ అవుతాయి.లాజిస్టిక్స్ కామర్స్ ఐపీఓఈ ఐపీఓ రూ.25.07 కోట్లు సేకరించేందుకు 24 జనవరి నుంచి 28 జనవరి వరకు ప్రారంభమైంది. ఇప్పటి వరకు దాదాపు 6 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. షేర్ల ధర పరిధి రూ.95-102 మధ్య ఉంది. లాట్ సైజు 1200 షేర్లు. ఈ షేర్లు జనవరి 31న లిస్టింగ్ అవుతాయి.

# పైపైకి వెళ్తున్న పసిడి రేట్లు.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

పసిడి ప్రియులకు షాకింగ్ న్యూస్. తగ్గుతాయని భావించిన పసిడి రేట్లు క్రమంగా పైపైకి చేరుతున్నాయి. ఈ క్రమంలో పుత్తడి ధరలు మళ్లీ 80 వేల స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో నేడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.
ఈరోజు (జనవరి 26, 2025న) బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి అలర్ట్. అయితే ఈరోజు ఆదివారం అయిన నేపథ్యంలో పసిడి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో ప్రకారం నేడు ఉదయం 6.15 గంటల నాటికి దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,110గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,434కు చేరుకుంది.మరోవైపు హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,370 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల పుత్తడి రేటు రూ. 73,673గా ఉంది. గత వారంలో 78 వేల స్థాయిలో ఉన్న పసిడి ధరలు ప్రస్తుతం 80 వేలను దాటేశాయి. అంతేకాదు వీటి ధరలు



మరికొన్ని రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలు చెన్నైలో బంగారం ధర రూ. 73,773 రూ. 80,480 ఢిల్లీలో బంగారం ధర రూ. 73,434 రూ. 80,110హైదరాబాద్‌లో బంగారం ధర రూ. 73,673 రూ. 80,370 విశాఖపట్నంలో బంగారం ధర రూ. 73,673 రూ. 80,370ముంబైలో బంగారం ధర రూ. 73,563 రూ. 80,250 కోల్‌కతాలో బంగారం ధర రూ. 73,462 రూ. 80,140బెంగళూరులో బంగారం ధర రూ. 73,618 రూ. 80,310 జైపూర్‌లో బంగారం ధర రూ. 73,553 రూ. 80,240వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..ఇక నేటి వెండి రేట్ల విషయానికి వస్తే ఈరోజు ఢిల్లీలో వెండి ధరలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేవు. ఈ క్రమంలో కిలో వెండి ధర రూ.91,570గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడలో కేజీ వెండి రేటు రూ. 91,880 స్థాయిలో కలదు.బంగారం స్వచ్ఛతను ఇలా తెలుసుకోండి..బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

# అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకాకు పద్మశ్రీ



**న్యూఢిల్లీ:** ఈ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. వాణిజ్య, పారిశ్రామిక రంగం నుంచి మొత్తం 10 మందికి ఈ పురస్కారాలు వరించాయి. జపాన్ వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దివంగత ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ దక్కగా.. తమిళనాడుకు చెందిన నల్లి సిల్క్స్ వ్యవస్థాపకులు నల్లి కుప్పుస్వామి చెట్టి, గుజరాత్‌కు చెందిన జైడస్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ పంకజ్ పటేల్‌కు పద్మ భూషణ్ లభించింది. కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ మాజీ చైర్‌పర్సన్, సేల్స్‌ఫోర్స్ ఇండియా ప్రస్తుత చైర్‌పర్సన్, సీఈఓ అరుంధతీ భట్టాచార్యకు పద్మశ్రీ దక్కింది. దేశీయ వాహన సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మాజీ ఎండీ, భారత స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస ప్రస్తుత చైర్మన్ పవన్ గోయెంకా, ఎవాన్ సైకిల్స్ ఎండీ ఓంకార్ సింగ్ పాహ్వా, యాక్సెల్ పార్ట్‌నర్ వ్యవస్థాపక భాగస్వామి ప్రశాంత్ ప్రకాశ్, హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ చైర్మన్ ఆర్‌జీ చంద్రమోగన్, సెంచురీ ప్లైబోర్డ్స్ సజ్జన్ భజంకకు సైతం పద్మశ్రీ లభించింది.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్.. హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంచైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి.



భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్




టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో పెరిగిపోతుంది.

# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# భీమవరంలో వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం టీం.. ఇంతకీ స్పెషల్ ఏంటో తెలుసా..?

ఇటీవలే విడుదలైన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బాక్సాఫీస్‌ను చేస్తోంది టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ అండ్ టీం. అనిల్ రావిపూడి దర్శకత్వం హించిన ఈ చిత్రంలో ఐశ్వర్యారాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తూ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ హౌస్‌ఫుల్ షోలతో స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. బ్లాక్ బస్టర్ సంభవంలో భాగంగా వెంకీ టీం ఇవాళ భీమవరంలో సందడి చేయనుంది.రాజమండ్రిలోని శ్యామలా థియేటర్‌ను సందర్శించనుంది. అభిమానులతో కలిసి సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొననుంది. ఇప్పటికే సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి, వెంకటేశ్, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ హ్యాట్రిక్ కాంబోలో విడుదలై నార్త్ అమెరికా-2.3 మిలియన్ డాలర్లు (రూ.19 కోట్లకుపైగా) రాబట్టి.. యూఎస్ఏలో ఆల్‌టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు.సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన కాకుండా.



# నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నా.. ఇంట్రెస్టింగ్‌గా వెట్రిమారన్ టీం బ్యాడ్‌గర్ల్ టీజర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దర్శకుల్లో టాప్‌లో ఉంటారు బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ ఇద్దరి సమర్పణలో వస్తోన్న తాజా చిత్రం బ్యాడ్‌గర్ల్. అంజలి శివరామన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నానంటూ అంజలి శివరామన్ చెప్పే సంభాషణలతో మొదలైంది టీజర్. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే అమ్మాయి కథ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. బాయ్‌ఫ్రెండ్ వచ్చిన తర్వాత అమ్మాయి ఎలాంటి వ్యసనాలను బానిసగా మారిపోయిందనేది సినిమాలో చూపించనున్నట్టు టీజర్ చెబుతోంది.

ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెట్రిమారన్ తెరకెక్కిస్తున్నారు. అమిత్ త్రివేది సంగీతం అందిస్తున్నాడు. ఆఫ్ ఏజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వర్ష భరత్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆసక్తికరంగా ఉన్న టీజర్‌పై మీరూ ఓ లుక్కేయండి.




# దొంగగా మారిన నితిన్.. 'రాబిన్‌హుడ్' మేకింగ్ వీడియో రిలీజ్




టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇప్పటికే మువీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు రిపబ్లిక్ డే సందర్భంగా మూవీ నుంచి మేకింగ్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో నితన్ రాబిన్ హుడ్‌గా ఎలా మారాడో చూపించారు మేకర్స్. ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. భారతీయులందరిని తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుంచి డబ్బు దొంగిలిస్తుంటాడు నితిన్. ఈ క్రమంలోనే అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి.. అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. ఇక భీష్మ సినిమా తర్వాత నితిన్ ఈ కాంబోలో మరో హిట్ కొట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# పది రోజులుగా వెంటిలేటర్‌పై.. ప్రముఖ దర్శకుడు షఫీ మృతి

మలయాళ డైరెక్టర్ షఫీ గుండెపోటుతో కన్నుమూశారు. ఈ నెల 16 షఫీ (56)కి గుండెపోటు . ఆయన్ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందుతున్న ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించడంతో శనివారం అర్థరాత్రి తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్లు వెల్లడించారు.ఆద్యతే కన్మణి సినిమాతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టాడు షఫీ. ఆయన కెరీర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్,



మమ్ముట్టి, కుంచకో బోబన్, బిజూమీనన్, విక్రమ్ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా ఓ వెలుగు వెలిగాడు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తీగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

షఫీ సోదరుడు రఫీ.. పాపులర్ రచయిత-దర్శకుల ద్వయం రఫీ-మెకార్టిన్‌లో ఒకరు కాగా..

షఫీ అంకుల్ దివంగత చిత్రనిర్మాత సిద్ధిఖీ. ఎర్నాకులంలోని సాయంత్రం 4 గంటలకు షఫీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. కీ అప్‌డేట్ షేర్ చేసిన విజయ్ దేవరకొండ టీం



టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తోన్న చిత్రం వీడీ 14 టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. రిపబ్లిక్ డే సందర్భంగా అభిమానుల కోసం ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్.ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఇక ప్రొడక్షన్ దశలోకి వచ్చేసింది.. అంటూ వీడీ 14 పూజా కార్యక్రమాలతో లాంచ్ అయిన విషయాన్ని తెలియజేస్తూ ఫొటోలు షేర్ చేశారు మేకర్స్. వలసరాజ్య చరిత్రను మొదలుపెట్టేందుకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొదటి అడుగు పడింది.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని తెలియజేశారు మేకర్స్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూబీటలు వారిన నేలపై గుర్రపు స్వారీ చేస్తున్న ఓ లెజెండ్ విగ్రహాన్ని చూపించగా.. 1854-1878 మధ్యకాలంలో సాగే కథతో సినిమా రాబోతున్నట్టు తెలియజేస్తూ విడుదల చేసిన ప్రీ లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861